# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 22 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 195 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:20 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## చట్టాలకు లోబడే నడుచుకుంటాం..

ఆరోపణలపై అదానీ గ్రూప్ వివరణ

న్యూఢిల్లీ,నవంబర్21(ప్రజాజ్యోతి): సోలార్ పవర్ కాంట్రాక్టుల కోసం లంచం ఇవ్వడానికి చూశారంటూ అమెరికా ప్రాసిక్యూటర్స్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్స్ ఖండిచింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని

మిగతా 2లో..

## డిసెంబర్ 9నుంచి శాసనసభ సమావేశాలు

పలు బిల్లుల ఆమోదంకోసం ప్రభుత్వం కసరత్తు

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి

మిగతా 2లో..



# మరో వివాదంలో ఆదానీ గ్రూపు

## లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు
## ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు
## భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు

**ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోదయ్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.**

న్యూయార్క్,నవంబర్21(ప్రజాజ్యోతి): అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి

మిగతా 2లో..

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

- సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్
- ఆడబిడ్డకో న్యాయం..ఆదానీకో న్యాయమా
- మోడీని విమర్శిస్తూ...ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్



న్యూఢిల్లీ,నవంబర్21(ప్రజాజ్యోతి): లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని

మిగతా 2లో..

## ఆదానీపై కేసు వ్యవహారం

భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి,నవంబర్21(ప్రజాజ్యోతి): దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నేలచూపులు చూశాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ గత ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. మరోసారి తన నష్టాల పరంపరను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి

మిగతా 2లో..



## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వస్తున్న సందర్భంగా ముందుగానే.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం

మిగతా 2లో..

# మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

## ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తిచేస్తాం
## హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకువెళతాం
## ఎక్స్ వేదికగా స్పష్టంచేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.' నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం.

మిగతా 2లో..

## వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది.

## పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం..

40 మంది మృతి, 25 మందికి గాయాలు



లోయర్ కుర్రం,నవంబర్21(ప్రజాజ్యోతి): పాకిస్తాన్‌లోని లోయర్ కుర్రంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ప్రయాణికులతో ఉన్న వాహనంపై ఉగ్రవాదుల విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మంది గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు బీభత్సం సృష్టించారు. లోయర్ కుర్రంలో ప్రయాణికుల వెళ్తున్న వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మందికి పైగా గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు. వాహనం పరాచినార్ నుంచి పెషావర్‌కు వెళుతున్నట్లు సమాచారం. ఉచాట్ ప్రాంతంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. క్షతగాత్రుల్లో 8 మంది మండోరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు

మిగతా 2లో..


## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

**పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి**

**లంచాలకు మరిగితే అంతే సంగతులు**

**ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి**

**పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్**



హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. మీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా

మిగతా 2లో..

## ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రగతి భవన్ ముందున్న గేట్లు కూల్చి వేశాడు. అదొక్కటి తప్పా ఆయన చేసే పనులన్నీ అప్రజాస్వామ్యకంగానే నడుస్తున్నాయన్నారు. హైడ్రా కూల్చి వేతలు, మూసీ పరీవాహక ప్రాంతం, గ్రూప్ వన్ ఎగ్జామ్, దామగుండం ఇలా ప్రతి పనిని ఏకపక్షంగా చేశారని మండిపడ్డారు. లగుచర్లలో ఫార్మా సిటీ పేరుతో

మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యమంలో దీక్షాదివస్ కీలకం

**29న రాష్ట్రవ్యాప్తంగా దీక్షాదివస్ నిర్వహణ**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి**

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివాస్ నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో

మిగతా 2లో..

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతుధర్నా

**అనుమతించిన రాష్ట్ర హైకోర్టు**

హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది

మిగతా 2లో..

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో రగడ

- చైర్మన్ వైఖరి నిరసిస్తూ కాంగ్రెస్ కౌన్సిలర్ల మూకుమ్మడిగా నిరసన
- దొంగే.. దొంగాదొంగా అని అన్నట్లుగా చైర్మన్ వైఖరి ఉందంటూ ఆరోపణ
- కమిషన్ల కోసం అధికారులను, ప్రజలను మభ్య పెట్టేందుకు డ్రామాలాడుతున్నాడంటూ ఆగ్రహం
- ప్లకార్డులతో సమావేశం నుండి వాకౌట్
- కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలంటూ నినాదాలు

మిర్యాలగూడ, నవంబర్ 21,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మున్సిపాలిటీలో గురువారం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి... కమిషన్ల కోసం,తన గత అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు దొంగే.. దొంగ దొంగా అని అరిచినట్లు గా చైర్మన్ తీరు ఉందంటూ ప్లకార్డులు చేతబూని కాంగ్రెస్ కౌన్సిలర్లు ముకుమ్మడిగా కౌన్సిల్ సమావేశాన్ని వాకౌట్ చేశారు ... నినాదాలతో హోరెత్తించారు. మున్సిపాలిటీలో చైర్మన్ తిరునగర్ భార్గవ్ అధ్యక్షతన గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి చేరుకున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్మన్ ఆలస్యంగా రావటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో ఇటీవల చైర్మన్ స్వయంగా అక్రమ కట్టడాల వివరాలు, అధికారులు తీసుకున్న చర్యలు కోరుతూ దరఖాస్తు చేసుకోవడంపై మండిపడ్డారు. దొంగే దొంగ దొంగ అంటున్నాడు అంటూ ప్లకార్డులు చేతబూని చైర్మన్ వైఖరి పై నిరసిస్తూ సభలో నిరసన చేపట్టారు. సమావేశాన్ని బహిష్కరిస్తున్నామంటూ బయటకు వచ్చారు.

మిగతా 2లో..



## ఇది మీ ప్రభుత్వం..

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీలపాలన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,నవంబర్21(ప్రజాజ్యోతి): ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే %ట+ూజ% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. %దీ=ా% కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 %xu×% లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## ఎగ్జిట్‌పోల్స్ పట్ల ప్రజల్లో అనాసక్తత

దేశంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చితత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమాక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరా హోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చిం ది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజగా వెల్లడైన మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 – 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాఢీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 – 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాఢీ 130 – 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137– 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126–146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి–మరాఠీ–రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 – 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ–జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150–167 సీట్లు, ఎంవీఏ 107– 125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42–47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25–0 సీట్లు, ఇతరులకు 1–4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42–48 సీట్లు, ఇండియా కూటమికి 16–23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ÷ఖటికి భిన్నంగా ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఝార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35–38 సీట్లు, ఇతరలు 3–5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ–జేవీసీ సర్వే, ఎన్డీఏ 40–44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30–40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.

## మిర్యాలగూడ మున్సిపాలిటీలో రగడ

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి,కొమ్మాన నాగలక్ష్మి తదితరులు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తన అనుచరుడు,ఆపై తన భార్య, ప్రస్తుతం తాను చైర్మన్ గా ఉంటూ అక్రమ కట్టడాలకు అందిన కాడికి కమిషన్లు తీసుకొని అనుమతులు ఇచ్చి, ఇప్పుడు తానే వివరాలు కోరుతూ మున్సిపాలిటీలో దరఖాస్తు



చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన అక్రమాలు బయటపడకుండా కప్పిపుచ్చుకునేందుకే కొత్తరకం డ్రామాకు తెరతీసాదనిఅన్నారు. పదవీకాలం ముగిస్తుండటంతో తిరిగి కమిషన్లు అందిన కాడికి దండుకునేందుకు హడావుడిగా కండువాలు మార్చి కాంగ్రెస్ పార్టీలో చేరాడని అన్నారు. మొదటి నుండి తాము వ్యతిరేకిస్తూనే ఉన్నామని, అతని తీరుతో కాంగ్రెస్ లో బహిష్కరణ తప్పదని గ్రహించి అధికారులను ప్రజలను గందరగోళానికి గురి చేస్తూ ఆర్టిఐ దరఖాస్తు డ్రామా షురూ చేశాడని అన్నారు. దీనితోపాటు పేద ప్రజల కోసం నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్ అడ్డుపెట్టుకొని ఖజానా నింపుకునే ప్రయత్నం చేస్తున్నాడని, కమిషన్లు కావాలనుకున్న ప్రతిసారి మున్సిపల్ కాంప్లెక్స్ టెండర్లు అంటూ షాపుల వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఇది ఆనవాయితీగా కొనసాగుతుందని ఆరోపించారు. ఇలాంటి అవినీతిపరులను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వమని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి పార్టీ నుండి బహిష్కరించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. అనంతరం ప్లకార్డులు చేతబూని పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ప్రజలు అధికారులు ఆందోళన చెందవద్దని తాము, తమ పార్టీ ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ,కౌన్సిలర్ లు కొమ్ము శ్రీనివాస్, జావీద్, రుణాల్ రెడ్డి, పందిరి అనిత, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతుధర్నా

మొదటిపేజీ తరువాయి..

రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

మొదటిపేజీ తరువాయి..

ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్ళలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు మీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంటిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు. అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడమీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీపీఎన్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు. అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు. ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

## ఆదానీపై కేసు వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

ప్రతికూల సంకేతాలు, అదానీ గ్రూప్ ఛైర్మన్‌పై అమెరికాలో అభియోగాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీంతో బీఎస్ఈ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి నష్టాలను మూటగట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,711.11 పాయింట్ల (క్రితం ముగింపు 77,578.38) వద్ద లాభాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 76,802.73 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 422 పాయింట్ల నష్టంతో 77,155.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 168.60 పాయింట్ల నష్టంతో 23,349.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 7 పైసలు క్షీణించి జీవనకాల కనిష్ఠమైన 84.49కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 2671 వద్ద ట్రేడవుతోంది. సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూపు భారత్‌లో లంచాలు ఇవ్వజూపిందన్న ఆరోపణలపై గౌతమ్ అదానీ సహా పలువురిపై అమెరికాలో కేసు నమోదైంది. దీని ప్రభావంతో అదానీ గ్రూపు స్టాక్స్ అన్నీ నష్టపోయాయి. దీని ప్రభావం సూచీలపై పడింది. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండడం కూడా మదుపర్ల భయాలకు కారణమైంది. దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో పుతిన్ తమ అణువిధానాలను సవరించడం యుద్ధ భయాలను పెంచింది. మరోవైపు దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ వరుస నష్టాలకు కారణంగా నిలుస్తున్నాయి.

## పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం..

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. ఈ దాడికి సంబంధించి పాక్ మంత్రి మొహ్సిన్ నఖ్వీ ఓ ప్రకటన చేశారు. ఈ దాడి చాలా బాధాకరమని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు పాల్పడ్డారు.

ఈ దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం విడిచిపెట్టదని అన్నారు.దిగువ కుర్రం ఉగ్రదాడిపై ప్రత్యక్ష సాక్షులు కొందరు మాట్లాడుతూ ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారని.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. హృదయ విదారక సంఘటన గురించి చెప్పారు. హత్తుగా దాడి చేయడంతో వాహనంలోని వ్యక్తులకు అసలు ఏమి జరుగుతుందో తెలుసుకునే అవకాశం కూడా లేకపోయింది.. ఏమీ అర్థం చేసుకోకముందే.. మృత్యు ఘోష అప్పటికే మొదలైంది.. మృతదేహాల కుప్పలుగా పడడం మొదలైందని చెప్పారు.వాహనంలో ఎక్కువ మంది షియా ముస్లింలు ఉన్నట్లు సమాచారం. ఈ దాడి జరిగిన కుర్రం జిల్లాలో ఇటీవలి కాలంలో మెజారిటీ సున్నీ, మైనారిటీ షియా ముస్లింల మధ్య అనేక ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు. ఖైబర్ పఖ్తుంఖ్వా రాజధాని పెషావర్‌కు అనేక వాహనాలు ప్రయాణికులను ఎక్కించుకుని వెళు న్నాయని ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ సమయంలోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి వెనక్కి తగ్గం

మొదటిపేజీ తరువాయి..

ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమిషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.


## మరో వివాదంలో ఆదానీ గ్రూపు

మొదటిపేజీ తరువాయి..

అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది. సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూపు రూ.2,100 కోట్లు భారత అధికారులకు లంచం ఇవ్వజూపిందన్న ఆరోపణలతో పాటు, దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదైనట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అదానీ గ్రూపు స్టాక్స్ భారీగా పడ్డాయి. ఈ వ్యవహారం రాజకీయంగానూ దుమారం రేపింది. దీంతో కాంగ్రెస్, భాజపాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. అదానీ గ్రూపుపై పెద్దఎత్తున ఆరోపణలు రావడంపై ఆ గ్రూపు స్పందించింది. అవి కేవలం నేరారోపణలు మాత్రమేనని అదానీ గ్రూపు ప్రతినిధి పేర్కొన్నారు. దోషులుగా రుజువయ్యే వరకు నిందితులను నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందన్నారు. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూపు ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తుందన్నారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా వీటిని పాటిస్తూ వస్తున్నామన్నారు. చట్టాలను గౌరవిస్తూ, వాటికి లోబడి నడుచుకుంటున్నందున వాటాదారులు, భాగస్వాములు, ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదానీ గ్రూపు ఓ ప్రకటనలో పేర్కొంది.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

మొదటిపేజీ తరువాయి..



బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే.. గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్చాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

మొదటిపేజీ తరువాయి..



గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. గతంలోనే ఫార్మా సిటీ కోసం 13 వేల ఎకరాలు సేకరించారు. దానిపై రేవంత్ రెడ్డి వైఖరేంటో చెప్పాలన్నారు.

ఇప్పుడు మళ్లీ లగుచర్లలో 13 వందల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతోందని విమర్శించారు.

## డిసెంబర్ 9నుంచి శాసనసభ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్‌ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## చట్టాలకు లోబడే నడుచుకుంటాం..

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయపడింది. చట్టాలకు లోబడే తమ గ్రూప్ నడుచుకుంటుందని పేర్కొంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించింది. దోషులుగా తేలే వరకు నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందని పేర్కొంది. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూప్స్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోందని తెలిపారు. తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా దీనిని పాటిస్తామని పేర్కొన్నారు. చట్టాలకు లోబడి వ్యవహరిస్తూ వాటిని గౌరవిస్తామని, పెట్టుబడిదారులు, వాటాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూప్ రూ.2.100 కోట్లు లంచం ఇవ్వాలనుకున్నారని, దీని గురించి తప్పుడు సమాచారం ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్స్ ఆరోపణలు చేశారు. దీంతో గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదయ్యాయని అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఈ దెబ్బతో అదానీ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. మరోవైపు రాజకీయాల్లోనూ ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. అదానీ గ్రూప్స్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వాలపై విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారంతో బీజేపీపై నేతలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. దేశంలో ప్రధాని అండతో అదానీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమంలో దీక్షాదివస్ కీలకం

మొదటిపేజీ తరువాయి..

జరిగే దీక్షా దివాస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారు. 2009, నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదలు వేసిందని కేటీఆర్ తెలిపారు. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో ? కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండవర్ణాల తెలంగాణ ప్రజలను ఏకం చేసిందని పేర్కొన్నారు. ఈ దీక్ష యావత్ భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, చరిత్రలో తొలిసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసి దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.




**CHANGE OF NAME**

I, **SUMAYYA TABASSUM W/O SHAHAZAD KHAN AYUBI (Old name)** born on 15-05-1998 at Adilabad Earlier was holding Passport No. T0633376 DT: 14-03-2019 hereby changing my name and henceforth in future I would be known as **SUMMAYYA TABASSUM W/O SHAHAZAD KHAN AYUBI (New Name)** R/o H.No. 12-112, Dhobi Colony, Adilabad-504001, Telangana.

**DECLARANT.**
**SUMMAYYA TABASSUM**
**W/O SHAHAZAD KHAN AYUBI**

**Place: Adilabad**
**Date: 22-11-2024**

## వైభవంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

దండేపల్లి, ప్రజాజ్యోతి:
తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 21వ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ లు ముదిరాజ్ జెండాను





ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య , జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముఖ్య అతిథులుగా హాజరై, ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని కోరారు. ముదిరాజ్ లు ఆత్మాభిమానంతో బతకాలి తప్ప, బానిసలుగా బతకరాదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ముదిరాజ్ లు పదవులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర కార్యదర్శి తండబోయిన శ్రీకాంత్, నాయకుడు కంకణాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల తిరుపతి, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రేస్.. బాధితునికి అప్పగింత

కాగజ్ నగర్ టౌన్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన పులుగం సదాశివ ఇటీవల తన



మొబైల్ పోగొట్టుకుని కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. టౌన్ సీఐ పీ. రాజేంద్రప్రసాద్ మొబైల్ ఫోన్ ను సీఈఐఆర్ పోర్టల్ ద్వార ట్రేస్ చేసీ గురువారం బాధితునికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా సెలుఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని సీఐ సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ధీకొండ రమేష్ పాల్గొన్నారు.

## సమగ్రఇంటింటికుటుంబసర్వేపరిశీలన నియోజకవర్గ యూత్ అధ్యక్షులు.

వాంకిడి, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,మరియు కులసర్వేసమగ్రఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంను గురువారం వాంకిడి మండలం లోని సమేల గ్రామం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు



దుర్గం జీవన్ కాంగ్రెస్ నాయకులు కాంతోష్ కలిసి పరిశీలించిరు ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జీవన్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న అధికారులుకుటుంబసభ్యుల వివరాలను దరఖాస్తుఫారం లోనమోదు చేసేటప్పుడు ఎటువంటి తప్పులు రాయకుండాచూసుకోవాలని ప్రజలు ప్రతిఒక్కరు సర్వేకు వచ్చినఅధికారులకు సహకరించికుటుంబసభ్యుల వివరాలనుతెలియజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణపనులు ప్రారంభం

### దాతలు సహకరించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

బెల్లంపల్లి, నవంబర్ 21(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలోని వేణునగర్



(బోయపల్లి బోర్డ్) గ్రామంలో శ్రీ అభంజనేయా స్వామి ఆలయ గోపురానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ సల్వాజి మహేందర్, గోపురం దాత ఓదెలు రమేష్, గ్రామస్తులు భూమి పూజ కొబ్బరికాయలు కొట్టి ఆలయ పనులకు గ్రామస్తులతో కలిసి స్వీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. బోయపల్లి బోర్డ్ లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం జరుగుతుందని నియోజకవర్గ, మండలంలోని దాతలు తమ వంతుగా సహకరించి దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజేశం, చందు, భాస్కర్ గౌడ్,రంగ సాగర్, ప్రశాంత్, పుసాల రాజేశం పాల్గొన్నారు.
కమిటీ సభ్యులు నెంబర్స్ కి 9491382912, 9963539698, 8555053364, 9100177255,9010944715,7569087547 తెలుపగలరు.

# గురువు కి గుర్తుకు కమాన్ ఏర్పాటు...!

### జైపూర్ స్కూల్ పూర్వ విద్యార్థులు...!

జైపూర్, నవంబర్ 21(ప్రజాజ్యోతి)
హెచ్ఎం నరసింహారెడ్డి జ్ఞాపకార్థంకామన్ ఏర్పాటుజైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలోని రహదారికి గురువారం రోజున స్వాగత తోరణం,( కమాన్)ఏర్పాటు చేయుటకు జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులందరూ కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1989 నుండి 2003 వరకు పత్తి నరసింహారెడ్డి ప్రధాన ఉపాధ్యాయుడుగా ఉండి అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణను అందజేశారని, వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఎంతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పడం వల్ల అనేకమంది విద్యార్థిని విద్యార్థులు ఈరోజు ఉన్నత పదవులలో ఉన్నారని, అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలియజేశారు.ఆ రోజుల్లో మారుమూల ప్రాంతమైన దుబ్బపల్లి గ్రామానికి రహదారి లేకపోవడం వల్ల దుబ్బపల్లి వెంకట్రావుపల్లి గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు వాగు దాటి బడికి రాకపోవడంతో వర్షాకాలంలో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గమనించి. 1996లో రోడ్డు లేని దుబ్బ పల్లి గ్రామానికి అధికారులతో, నాయకులతో మాట్లాడి అందరినీ సమన్వయపరిచి ఆనాటి సర్పంచ్ కుమ్మరి మల్లయ్య సూచన మేరకు విద్యార్థిని విద్యార్థులతో కలిసి మట్టి రోడ్డు వేయించారని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.వారి జ్ఞాపకార్థం దుబ్బపల్లి రోడ్డుకి హెచ్ఎం



నరసింహారెడ్డి పేరును గ్రామ ప్రజల సహకారంతో పెట్టడం జరుగుతుందని ఆయన పేరు మీద అనేక సేవా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ క్యాడర్ ఫిక్సేషన్ మరియు బేసిక్ పే అమలు చేయాలని ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్

బెల్లంపల్లి, నవంబర్ 21(ప్రజాజ్యోతి)
జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) కు చెందిన అల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం నవంబర్ 23వ తేదీ లోపు జీవో రిలీజ్ చేయాలనీ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పత్రిక ప్రకటనలో కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ వైద్యులను రెగ్యులర్ చేసిన విధంగానే మిగతా ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అనగా సమాన పనికి సమాన వేతనం 2016 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఆల్. క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్స్ ఫిక్సేషన్ చేసి, బేసిక్ వేతనం అమలు చేయాలని గతంలో పోయిన నెల అక్టోబర్16 న మహా ధర్నా చేసి కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి స్పందన కమిషనర్ నుంచి రాకపోవడం వల్ల భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటించబోతున్నామునీ మీడియా ప్రకటనలో తెలియజేశారు. త్వరలో ఉద్యోగ సంఘాలతో కలిసి కార్యచరణ దిశా దశ తెలియజేస్తామని చెప్పారు.. ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని , ఉద్యోగితోపాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని, వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీలలో ఎన్ .హెచ్.ఎం. ఉద్యోగులను



క్యాడర్ వైస్ గా విలీనం చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతినెల 1వ తేదీన ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరికీ వెయిటేజ్ ఇవ్వాలని అది కూడా 20 నుంచి 30 కి పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది, సంవత్సరానికి ప్రతి ఒక్కరికి 35 క్యాజువల్ లీవ్స్ మంజూరు చేయాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబంలో ఒకరికి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని, 65 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రిటైర్మెంట్ ప్రకటించి వారికి నెలకు పెన్షన్ 25 వేల రూపాయలు ఇవ్వాలి, దేశంలో పలు రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను పలు రాష్ట్రాల్లో రెగ్యులరైజేషన్ చేసిన రాష్ట్రాలు హర్యానా, మణిపూర్, హిమాచల్ ప్రదేశ్ , మహారాష్ట్ర , ఒడిస్సా చేశారు. అదే మాదిరిగా ఎన్ హెచ్ ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రంలో కూడా రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. నవంబర్ 16 తేదీలోపు చేస్తానని కమిషనర్ హామీ మేరకు ఒక నెల మీద పది రోజులు సమ్మె వాయిదా వేయడం జరిగింది. ఈనెల నవంబర్ 23వ తేదీ లోపు ప్రభుత్వాధికారులు వెంటనే క్యాడర్ ఫిక్సేషన్, బేసిక్ పే వేతనాలు జీవోను విడుదల చేయకుంటే ఉద్యోగులందరూ ప్రతి జిల్లాలో డిస్టిక్ కలెక్టరేట్ ముందట (లేదా)డి.ఎం. అండ్.హెచ్.ఓ కార్యాలయం ముందట తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో సమ్మెలో పాల్గొంటామని సమావేశంలో తెలియజేయడం జరిగింది.

## అన్ని ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలి

### - జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్21 ,(ప్రజాజ్యోతి).
నిర్మల్ జిల్లాలోని పెంబి మండల కేంద్రంలోని మ్యాక్స్ లో ఏడీసీసీ బ్యాంకు వారి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు పలు రకాల రుణ,



బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు అన్ని రకాల పథకాలు రుణాలు, బీమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపి, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పిఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళు ,, చేపలు, తేనెటీగలు పెంపకం వంటి రంగాలలో, కుటీర పరిశ్రమ, వ్యాపార, కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, తహసిల్దార్ లక్ష్మణ్ ఎంపీడీవో రమాకాంత్, ఏడిసిసి బ్యాంకు ఖానాపూర్ శాఖ మేనేజర్ కల్పన, ఎఫ్ఎల్ సి మచిందర్ రెడ్డి, సిఎఫ్ఎల్ జాదవ్, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు 2కోట్ల 40 లక్షలు నిధులు మంజూరు


ముధోల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
భైంసా పట్టణం లోని గడ్డేనా కాకా కార్యాలయంలో సుమారు 2 కోట్ల 40 లక్షల రూపాయల పంచాయతీరాజ్ రోడ్డు పనుల ప్రొసీడింగ్ కాపీని లోకేశ్వరం మండల లోని పలు గ్రామస్తులకు అందజేయడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం లో భాగంగా వచ్చినప్పుడు ఇన్చార్జి మంత్రి సీతక్క వచ్చినప్పుడు వీటి గురించి వివరింటం జరిగింది. సానుకూలంగా స్పందించి వెంటనే వివరాలు అన్నీ తెప్పించుకునే నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు మాజీ ఎంపీపీ భోజన్న, సర్పంచులు ముత్త గౌడ్ , రమణ రెడ్డి, నరేష్,ఎంపిటిసి సాయిరెడ్డి,నాయకులు రాజు మండల యువ నాయకులు ప్యాట సుధాకర్ గారు ఉన్నారు.



## ఘనంగా యూత్ కాంగ్రెస్ పార్టీ భైంసా పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకల్లో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సమత సుదర్శన్

ముధోల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
ముధోల్ నియోజకవర్గ భైంసా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,యువ నాయకులు గజానంద్ పటేల్ జన్మదిన వేడుకలను భైంసా మండల కేంద్రంలోని స్థానిక ప్రైవేటు కార్యాలయంలో ఘనంగా



నిర్వహించారు. సమత ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్ పాల్గొని యువతరాజకీయాల్లో మరెన్నో కీర్తివంతమైన పదవులు అలంకరించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు అడ్వకేట్ ముత్యంరెడ్డి,భీమ్ ఆర్మీ జిల్లానాయకులు సాహెబ్ రావు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు యోగేష్,విశ్వనాథ్ యువనాయకులు ఓంప్రకాష్, రాజేందర్,సమతా ఫౌండేషన్ సీఈవో అనిల్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ముధోల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
కుబీర్ మండలంలోని గోడిసేరా గ్రామానికి చెందిన చిట్టపు హన్మాండ్లుకి



38500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కుని అందజేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి చెక్కుమంజూరు చేసి ఇచ్చినందుకు మన రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు వెంట మాజీ ఎంపీపీ తూమ్ రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్,మాజీ ఏఎంసి చైర్మన్ సంతోష్,మాజీ సర్పంచ్ సాయినాథ్,మరియు కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

## బాసర గ్రామ పంచాయతీ ఈవో గోవిందరాజు సస్పెన్షన్

ముధోల్,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
బాసర మేజర్ గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి గోవిందరాజును సస్పెన్షన్ చేసినట్లు బాసర ఎంపీడీవో అశోక్ కుమార్ తెలిపారు. ఇటీవలే తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడంతో జిల్లా డిల్పిఓ విచారణ చేపట్టి సస్పెండ్ ఉత్తర్వులు జారీచేసినట్లు వెల్లడించారు. మేజర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ ఈవోగా ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న గంగా సింగ్ ను నియమించినట్లు ఎంపిడీవో తెలిపారు.

## ప్రమాదాల నివారణకు జనసేన ముందడుగు..

మందమర్రి , నవంబర్ 21(ప్రజాజ్యోతి ) :
మందమర్రి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మాయ రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా మాయ రమేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరుగుతున్న రహదారులు, డ్రైన్ ల నిర్మాణాలలో నాణ్యతతో చేపట్టాలని అన్నారు. నిర్మాణాలో గోదావరి ఇసుకకు బదులు మట్టి బురదతో కలిసిన లోకల్ ఇసుకను వాడటం జరుగుతోందని మండిపడ్డారు. నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారికి అనుకోని ఉన్న కోల్ బెల్ట్ రహదారికి



అనుకుని డ్రైన్ నిర్మాణ పనులు చేయనున్న నేపథ్యంలో పక్షపాత ధోరణి విడలని అన్నారు. ఒకరిద్దరు కోసం కొలతలు తాగించి నిర్మాణం చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. రోడ్డుకు మరోవైపు నిర్మించిన డ్రైన్ డివైడర్ లకు 50 నుండి 55 ఫిట్ లు వరకు రహదారి కోసం కేటాయింపు జరిగిందని ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైన్ 40 నుండీ 45 ఫిట్ లు కేటాయింపులు చేయడం పట్ల అధికారులు బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డ్రైన్ నిర్మాణానికి ముందే మున్సిపల్ సిబ్బందిని కేటాయించి జెనసేన ఆధ్వర్యంలో మరోసారి కొలతలు జరపాలని ప్రయాణికులు వాహనదారులు ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెనసేన నాయకులు అసది సురేష్, యాదగిరి ప్రసాద్, సిరికొండ సతీష్, బోనగిరి కిరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహకు సీపీ స్వాగతం

బెల్లంపల్లి, నవంబర్ 21(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ శంఖుస్థాపన చేసేందుకు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర



రాజనర్సింహకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ గురువారం స్వాగతం పలికారు. కలెక్టరేట్ లోని హెలిప్యాడ్ కు చేరుకున్న మంత్రికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

బోథ్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
బోథ్ మండల కేంద్రంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ చైత్ర హాస్పిటల్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి





ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని ఆసుపత్రి వైద్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహా గర్జన పోస్టర్ విడుదల

మూధోల్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
వచ్చేనెల డిసెంబర్1న సికింద్రాబాద్ లోని జింకహాన మైదానంలో జరుగబోయే మాలల సింహా గర్జన సభను విజయవంతం చేయాలని



మండలంలోని అన్ని గ్రామాలనుండి అధిక సంఖ్యలో మాలలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరుతూ.ఈరోజు వట్టోలి గ్రామంలో సింహా గర్జన పోస్టర్ విడుదల చేసి ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో మాలలు హాజరై సభను విజయవంతం చేయాలని. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ లోకేశ్వరం మండల అధ్యక్షుడు యం ఆంజనేయులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కమిటీ నాయకుడు మాజీ సర్పంచ్ యం.సాయన్న,కృస్తు సురేష్,మాధరి,సాయన్న,ఎర్ర సాయి,జనార్ధన్,మహిళలు కవిత,రుక్మక్క,ఇంద్ర,ముత్తవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*** వర్దన్నపేటలో మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ**



**వర్దన్నపేట నవంబర్ 21(ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ కోరారు.గురువారం వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మహ్మద్ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్బంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ కూడలిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ చేపట్టబోతున్న మహా పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27,28తేదీలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కరీంనగర్ నుండి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మహా పాదయాత్ర చేయబోతున్నారని తెలిపారు.ఈ పాదయాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు, ఉద్యమకారులకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గుర్తింపు కరువైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉద్యమకారులను గుర్తించి వారికి అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికి సంవత్సరం కావస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం దారుమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం, పునర్నిర్మాణమే ధ్యేయంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు వంటల మల్లక్క,జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,కార్యదర్శి గోక రాజు,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు రమేష్,ఉద్యమకారులు ఐత ప్రవీణ్ కుమార్,బొజ్జ ప్రభాకర్,తోటకూరి శ్రీధర్,జడ సతీష్,కర్ర శ్రీనివాస్ రెడ్డి,మాడిశెట్టి లక్ష్మణ్,గడ్డం అశోక్,మార్త సారంగపాణి,బిక్షపతి,కేదారి,బక్కతట్ల రాజు యాదవ్,శ్రీనివాస్ యాదవ్,గడ్డం సంతోష్, ఆనందం,ఆరెల్లి నాగార్జున,కోమాండ్ల వెంకట్ రెడ్డి, విలాసారపు వెంకట్,ఖాసీమ్,బచ్చల సాయన్న, షబ్బీర్,కంజర్ల మహేశ్,వన్నాల శ్రీనివాస్,రాయపర్తి మండల అధ్యక్షులు ఎలగందుల శ్యాం సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు సుగాని వెంకటేశ్వర్లు,నెక్కొండ అధ్యక్షుడు సంపత్ రెడ్డిలతోపాటు వర్ధన్నపేట, రాయపర్తి,పర్వతగిరి,మండలాలకు చెందిన ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మరిపెడ,నవంబర్21(ప్రజాజ్యోతి)** మరిపెడ మండలం ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ కార్యాలయం లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ మరియు మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి ఆదేశాలనుసారంగా గురువారం ఉమ్మడి వీరారం బాల్య తండ గ్రామపంచాయతీ నందు సిఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదల కోసం పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా,రైతు భీమా,పంటల భీమా పథకాలకురైత న్నలు అందుకుంటున్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వీరారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్, బుర్ర నవీన్, మహేష్ నాయక్, భావసింగ్ నాయక్,సోమ నాయక్,సురేష్ నాయక్,నరేష్, గోపి, శ్రీను, వారితో పాటు సీనియర్ నాయకులు బాణోతు హరిసింగ్, జిట్టి రామన్న,రామచంద్రు,కెలోత్ వేంకన్న, పీరయ్యా,సిరి నాయక్, శంకర్ తదిరులు పాల్గొన్నారు.

# చెకుముఖి టెస్ట్‌లో వాణి హైస్కూల్ విద్యార్థులు

*** అభినందించిన ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత**



**బచ్చన్నపేట, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):** మండలస్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో బచ్చన్నపేట వాణి హైస్కూల్ విద్యార్థులు సాయివర్ధన్,ఉపేక్ష,ప్రకాష్ మొదటి స్థానంలో నిలిచారు.వీరికి మండల విద్యాధికారి ఇర్రి వెంకటరెడ్డి, వాణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.వెంకట్ రెడ్డి,చెకుముఖి టెస్ట్ నిర్వాహకులు బాలరాజు, నర్సింహా రములు, సుధీర్ చేతుల మీదిగా మెమొంటో ప్రధానం చేయడం జరిగింది. ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులను వీరు అభినందించారు.అలాగే వాణి హైస్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# ముదిరాజులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- **బీసీ గణన వివరాలు బయటపెట్టాలి**
- **ముదిరాజ్ లను బీసీ డి నుంచి ఏలోకి మార్చాలి**
- **ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పదేళ్లలో విశేష అభ్యున్నతి**
- **తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్**



**మరిపెడ,నవంబర్21(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జనాభాలో ముదిరాజులు అత్యధికంగా 13శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్ డిమాండ్ చేశారు.గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం,తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మరిపెడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానకి ఆయన హాజరై జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో శాసనమండలి చైర్మెన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకార్మికులకు సుమారు 1000కోట్ల వరకు లబ్ధి చేకూరిందని,గ్రామాల్లోని సొసైటీల్లో సభ్యులకు మోపెడ్ లు,ట్రాలీలు, ఉచిత చేప పిల్లలు అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మత్స్యకారులకు చెరువుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ గణన అనంతరం ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలని,బీసీ గణన వివరాలు బయటపెట్టాలన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకు బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో జీవో ఇచ్చినా,మిగత కారణాలతో అది నిలిచిపోందన్నారు. తిరిగి ఇప్పుడు చేస్తున్న కులగణన అనంతరం బీసీ కమిషన్ ద్వారా సమాచారాన్ని సేకరించి, ముదిరాజుల స్థితి గతులను పరిశీలించి బీసీ ఏలోకి మార్చాలని కోరారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెడ 12వార్డు కౌన్సిలర్ బయ్య బిక్షం, సొసైటీ డైరెక్టర్లు సూరబోయిన మల్లయ్య,కొండ ఉప్పలయ్య, చిదుముల వెంకన్న,కర్నె ఉప్పలయ్య, కొండ చిన్న ఉప్పలయ్య, సుంకరి రవి, సుంకరి శ్రీను,తమ్మనబోయిన లక్ష్మయ్య, సొసైటీ సభ్యులు బయ్య పెద్ద బిక్షం, సుంకరి ఉప్పలయ్య, బొజ్జ నర్సింహా, వెంకన్న,రమేష్,సుంకరి అశోక్, యాకుబ్, కర్ణాకర్,నక్కా మల్లేష్,బిక్షం, మహేష్, లింగయ్య, శ్రీను, మల్లయ్య, మత్స్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలిద్దాం

**-ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి..**
**జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి నయం**



**మరిపెడ,నవంబర్21(ప్రజాజ్యోతి)** క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తగు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి నయమవుతుందని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. మరిపెడప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్షయ(టీబి)వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, మరియు జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తేమడా (కళ్ళే)45 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు.ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స మరియు రూపాయలు 500 పరితోశకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 60 మందికి ప్రతి నెల టీబి మందులు ఇవ్వడం జరుగుతుందని,అదేవిదంగా మండలం లో టీబి ని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, ఆచార్యలు,ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అంటే ఎందుకు అంత వివక్ష రామ చంద్ర

- **మహిళా ఆశీర్వాద సభ కు ఎందుకు మహిళలు రాలేదు**
- **పార్వతి రమేష్ నాయక్ డోర్నకల్ బీఎస్పీ ఇన్చార్జి**




**మరిపెడ,నవంబర్21(ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా కేంద్రం లో మంగళవారం నిర్వహించిన మహిళా ఆశీర్వాద సభకు డోర్నకల్ నియోజక వర్గ ఎమ్మెల్యే రామ్ చంద్ర నాయక్ తన కార్యకర్తలతో దంతాలపల్లి బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీసి వెళ్లడం జరిగింది అది మీ అందరికీ తెలిసిన విషయమే కానీ మహిళా ఆశీర్వాద సభ అని తీసిన ఆ ర్యాలీ లో ఒక్క మహిళా లేకపోవడం శోచనీయం, ఎందుకు మీకు మహిళలు అంటే చులకన మీ పార్టీలో మహిళలకు స్థానం లేదా అని ఒక ప్రకటనలో తెలియజేశారు. మీరిచ్చిన 6 గ్యారంటీలు ఎంతవరకు వచ్చాయని, మీరు ఇచ్చిన హామీలు నీటిలో బుడగలు అవడం వలనే మహిళ లు ఆశీర్వాద సభకు దూరంగా ఉన్నారని తెలియజేశారు. లగచర్లలో మన జాతి సాటి మహిళకు ఇబ్బంది పెట్టిన మీరు దానిని సమర్ధించిన మీరు మహిళలకు ఎలాంటి స్థానం ఇస్తారో.. అర్థమవుతుందని ఎదవ చేశారు. లగ చర్ల విషయం పై దాని పూర్వాపరాలు తీసుకోడానికి బయలు దేరిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులను మీరు ఎందుకు మీ బృందం తో కలిశారు అని ప్రజలు ఆడుతున్న విషయం మీరు మరిచి పోకూడదు.

రాష్ట్ర ప్రభుత్వం లో ఉండి మీరు అలా కలవడం చాలా ప్రశ్నలకు దారి తీస్తుంది అని చెప్పారు. డోర్నకల్ లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తానంచర్ల నుండి కోటియా తండా వాల్య తండా అజ్మీర తండా మరియు ఇతర తండాలకు వెళ్లే బ్రిడ్జి పనులు ఎంతవరకు వచ్చాయని అని అన్నారు. రాష్ట్రం లో ఎస్టి కమిషన్ ఇంకా ఎప్పుడు ఏర్పాటు చేస్తారు అని గుర్తు చేసారు. మీ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సర కాలం గడుస్తున్న కూడా ఇంకా ఎస్టీ కమిషన్ ఏర్పాటు పై ఎందుకు మీరు మాట్లాడలేదు అని గుర్తు చేశారు అలాగే మా ప్రభుత్వం లంబాడీ పండగలకు ప్రత్యేక స్థానం కల్పిస్తుంది అని చెప్పిన మీరు 2025 క్యాలెండర్ లో సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి నీ, మన జాతి అమ్మాయిలు ఎంతో నిష్ఠతో చేసే తీజ్ మరియు మన జాతి రైతులు, మహిళలు,ఆడ పడుచులు చేసే సీత్ల పండగలను సెలవుల జాబితాలో చేర్పిస్తున్నారా లేదా అని గుర్తు చేశారు.

# శాస్త్ర విజ్ఞానాన్ని అలవర్చుకోవాలి:ఎంపీడీవో కిషన్



*** సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి.**
*** మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి.**

**రాయపర్తి, నవంబర్ 21, ప్రజా జ్యోతి** .జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు-2024 మండల స్థాయి పరీక్ష గురువారం 21 నవంబర్ 2024 మహాత్మ ఉన్నత పాఠశాల రాయపర్తి లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాయపర్తి మండల ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ పిల్లలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని సైన్సు పట్ల అవగాహన కలిగి ఉండి నిజజీవితంలో వినియోగం జరగాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడాలని , చుట్టూ జరుగుతున్న అనేక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండి ఎందుకు? ఏమిటి? ఎలా? అని తార్కికంగా ప్రశ్నించుకొని,మీ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని, ఆలోచించి వాస్తవాన్ని అర్థం చేసుకోవాలని, ప్రపంచవ్యాప్తంగా సైన్సు రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని సైన్స్ పట్ల ఆసక్తిని కలిగి శాస్త్రీయ దృక్పథం కలిగిన పౌరునిగా ఎదగాలని కోరారు. చెకుముకి మండల కన్వీనర్ బి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని అర్థం చేసుకొని మన సమాజానికి అనుకూలంగా మార్చుకోవాలని చిన్నప్పటినుంచి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉపయోగించుకొని మంచి విజ్ఞాన ప్రపంచాన్ని తయారు చేయాలని పిల్లలు ఆ దిశగా ప్రయత్నం చేయాలని, ఉపాధ్యాయులు విజ్ఞాన ప్రపంచాన్ని సృష్టించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని 15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో జిల్లా పరిషత్తు విభాగంలో: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవాపూర్, గురుకుల విభాగంలో: సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రైవేటు విభాగంలో :శ్రీ మహాత్మా ఉన్నత పాఠశా

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు.**

**రాయపర్తి, నవంబర్ 21, ప్రజా జ్యోతి.** పాలకుర్తి నియోజక వర్గం రాయపర్తి మండలం లోని కొండూరు గ్రామం ఉద్యమకారుడు కర్ర రవీందర్ రెడ్డి కుమారుడు కరుణాకర్ రెడ్డి , అదే గ్రామానికి చెందిన ఉద్యమకారుడు పొలినేని శ్యాం సుందర్ రావు ఇటీవలే మృతి చెందగా గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నందగిరి రజనీకాంత్, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, జిల్లా మహిళా అధ్యక్షురాలు వంటల మల్లక్క ,జిల్లా ఉపాధ్యక్షుడు సుదగాని వెంకటేశ్వర్లు వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్,రాయపర్తి మండల అధ్యక్షుడు శ్యాం సుందర్, నెక్కొండ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# లేబర్ కోడ్స్ రద్దుకు, పంటల మద్దతు ధర చట్టంకై పోరాడుదాం

*** కార్మిక కర్షక దేశవ్యాప్త ఉద్యమాలను ఉధృతం చేద్దాం**
***రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్లో విస్తృత ప్రచారం**

**నర్సంపేట/ప్రజాజ్యోతి** రైతుల పంటల కనీస మద్దతు ధర చట్టంకై, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు వీరగోని శంకరయ్య సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ సుంచు జగదీశ్వర్ పుల్ల రమేష్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి సుధమల్ల భాస్కర్ లు డిమాండ్ చేశారు. రైతు కార్మిక హక్కుల కోసం జరిగే దేశవ్యాప్త ఉద్యమాలలో రాజకీ యాలకతీతంగా పాల్గొని పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా మరియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే కార్మిక కర్షక ప్రజా దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కుసుంబ బాబూరావు, కార్మిక సంఘాల బాధ్యులు గంగుల దయాకర్ ల నేతృత్వంలో వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శించి రైతులను కార్మికులను కలుసుకొని కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టపడ్డ పండించిన పంటకు సరైన ధర లేక ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి అప్పుల పాలై ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ఆదుకోవలసిన కేంద్ర రాష్ట్ర పాలకులు అది విస్మరించి మరింత సంక్షోభంలోకి నెట్టే విధంగా రైతులకు ఇచ్చే సబ్సిడీలను రాయితీలను తగ్గిస్తూ మార్కెట్ వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాల రూపకల్పన చేస్తున్నారని, మరోవైపు కార్మికుల శ్రమను దోచుకోవడానికి ఎన్నో పోరాటాలతో సాధించుకున్న చట్టాలను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల జిల్లా నాయకులు మాలోత్ సాగర్ ఓదెల రాజన్న చుక్క మొగిలి ఎమ్ఏ పాష ఐతం నాగేష్ ఊరటి హంసల్ రెడ్డి రాయినేని ఐలయ్య అజయ్ పరిమళ గోవర్ధన్ రాజు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులంతా ఐక్యంగా ఉండాలి



- **మత్స్య వృత్తిని కాపాడుకోవాలి**
- **మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు దుండి వీరన్న**

**మరిపెడ,నవంబర్21(ప్రజాజ్యోతి)** ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో అన్ని గ్రామాలలో మండలాలలో గురువారం మత్స్య కార్మికులు ఘనంగా మత్స్య కార్మికుల ప్రపంచ దినోత్సవాన్ని జరుపుతున్నారు. ఈ సందర్భంగా వారందరికి మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు దుండి వీరన్న అందరికీ ఉదయ పూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మత్స్యకారులందరూ నవంబర్ 21 పండుగ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టాలని మత్స్య అభివృద్ధిని పెంపొందించాలని మైదాన ప్రాంతంలోని చెరువులు కుంటలను అభివృద్ధి పరచాలని మత్స్యకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల నిధులు బడ్జెట్లో కేటాయించాలని జీవో ఎంఎస్ నెంబర్ 74 జీవో ఎంఎస్ నెంబర్ 98 జీవో ఎంఎస్ నెంబర్ 4 మొత్తం ఆరు జీవలను అమలుపరుస్తూ చెరువు కుంటలు మత్స్య సంపదపై పూర్తి హక్కులు మత్స్యకారులకే చట్టపరమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని చాప పిల్లల పంపిణీలో దళారి వ్యవస్థకు తావు లేకుండా వచ్చే సంవత్సరం ఏప్రిల్ మే మాసంలోనే సంఘాల అకౌంట్లోనే నగదు బదిలీ చేయాలని అప్పుడే మత్స్యకారులు అభివృద్ధి చెందే విధంగా ముందస్తుగా చేప పిల్లలు తెచ్చుకొని చెరువుల కుంటల్లో పోసుకుంటారని చనిపోయిన ప్రతి మత్స్యకారునికి 10 లక్ష రూపాయలు ఎక్స్రేగేసే ఇవ్వాలని ఇల్లు లేని మత్స్య కార్మికులకు ఇల్లు నిర్మించాలని వ్యక్తిగత రుణ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జోరుగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

*** వర్ధన్నపేటలో సభ్యత్వ నమోదును ప్రారంభించిన పార్టీ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)**



**వర్ధన్నపేట నవంబర్ 21(ప్రజా జ్యోతి ):** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) అన్నారు.గురువారం వర్ధన్నపేట పట్టణంలో వర్ధన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలామంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారని పూర్వ కార్యకర్తలు నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అందరికీ స్వాగతం పలుకుందని కోరారు...

# ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వేడుకలు

**వర్ధన్నపేట నవంబర్ 21(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోనీ గాంధీ సెంటర్ లో ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ సొప్పరీ సోమయ్య, జిల్లా యువత అధ్యక్షులు పోలు అమర్ చంద్, అర్బన్ మహిళా ప్రధాన కార్యదర్శి గోనెల అనురాధ, కులపెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమరస్వామి, కొండ ఉప్పలయ్య, అధ్యక్షులు సుంకరి స్వామి, మట్టేపెల్లి సుభాష్, సంగినేని భీంరాజ్, సుంకరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


## నల్లగొండ డిఈఓ బిక్షపతి ఇంటి ఎదుట మొదటి భార్య ఆందోళన

- విడాకులు ఇవ్వకుండానే వేరే మహిళను వివాహం చేసుకున్నట్లు ఆరోపణ
- చర్యలు తీసుకోవాలని మొదటి భార్య మాధవి ఫిర్యాదు

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
నల్లగొండ డీఈవో బిక్షపతి రాసలీలల వ్యవహారం రోడ్డుకి ఎక్కింది. తనకు విడాకులు ఇవ్వకుండానే బిక్షపతి రెండో వివాహం చేసుకున్నాడని ఆరోపిస్తూ







మొదటి భార్య మాధవి గురువారం నల్లగొండ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న డిఈఓ బిక్షపతి ఇంటి ఎదుట ఆందోళన చేపట్టింది. మొదటి భార్య బిక్షపతి ఇంటిముందు ఆందోళన చేయడం ఈ విషయం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆందోళన చేపట్టిన మొదటి భార్య మాధవి మాట్లాడుతూ 14 సంవత్సరాల క్రితం బిక్షపతితో తనకు వివాహం జరిగిందని చెప్పారు. నెల రోజుల పాటు తనతో కాపురం చేసిన బిక్షపతి తనపై తప్పుడు ఆరోపణలు చేసి దూరంగా ఉంటున్నాడని పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయం పై కోర్టును ఆశ్రయించడంతో ఇప్పటివరకు కేసు కోర్టులోనే నడుస్తుందని తెలిపారు. కేసు కోర్టులో నడుస్తున్న సమయంలోనే బిక్షపతి రెండో వివాహం చేసుకొని ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చాడని ఆరోపించారు. తనకు తీరని అన్యాయం చేసిన బిక్షపతి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నాగరాజు చెప్పారు. మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతామని ఆయన చెప్పారు.

## సుడుగు జీవన్ రెడ్డి నీ పద్ధతి మార్చుకో..

- మైనార్టీలను అణగదొక్కాలని చూస్తే ఇబ్బందులు తప్పవు
- ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి ఫిర్యాదు చేస్తా
- ఎస్.కె బడేసాబ్ హెచ్చరిక



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 21, (ప్రజాజ్యోతి) : ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షునిగా సుడుగు జీవన్ రెడ్డి పనితీరు మార్చుకోవాలని ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్ కే బడే సాబ్ హెచ్చరించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ మైనార్టీ నాయకులను అణగదొక్కాలని చూస్తే సుడిగు జీవన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవన్నారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్ష పదవి మైనార్టీ నాయకుడు చాంద్ ఖాన్ కు వస్తే రాత్రికి రాత్రే పైరవీలు చేసుకొని నీ పేరు ప్రకటింప చేసుకున్నావని విమర్శించారు. నిత్యం కార్మిక కర్షకుల మధ్య ఉండి పనిచేస్తున్న తనలాంటి వారిపై ఇటీవల పలుమార్లు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను మునుగోడు ప్రాంతంలో కార్మికులను ఐక్యం చేసి ఐఎన్టీయూసీనీ బలోపేతం చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాల్సింది పోయి, కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి, తనపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. త్వరలో జిల్లా, మండల నాయకులతో కలిసి ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవరెడ్డిని, రాష్ట్ర నాయకులు ఎర్రగాని నాగన్న గౌడ్, ఆర్ డి చంద్రశేఖర్ లను కలిసి సుడుగు జీవన్ రెడ్డి పై ఫిర్యాదు చేయనున్నట్లు ఎస్కే బడేసాబ్ తెలిపారు.

## వనభోజనాల ఆహ్వాన పత్రికలను అందజేస్తున్న నిర్వాహకులు

### కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలి

చిలుకూరు, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రమైన చిలుకూరులో ఈ నెల 24వ తేదీన ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగే గౌడ కార్తిక వన భోనాల కార్యక్రమాన్ని విజయవంతం





చేయాలని కోరుతూ ఆ సంఘం బాధ్యులు గురువారం సంబంధిత ఆహ్వాన పత్రికలను ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్తీక వన భోజన కార్యక్రమంలో ముందుగా ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్తీక వన భోజనాల్లో గౌడ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటి నిర్వాహకులు అమరగాని కాశయ్య, గుండు వెంకటేశ్వర్లు, మండవ ఉపేందర్, కొండా కోటయ్య, కడియాల వెంకటేశ్వర్లు, కొండా వెంకయ్య, మండవ వీరబాబు, మరీధు సైదులు, అంబాల రాంబాబు, బాలే బోయిన రాంబాబు, బొడ్డు కాశయ్య, బాలేబోయిన రవి,మల్లం వెంకటేశ్వర్లు, మేకపోతుల శ్రీనివాస్, దొంతగాని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ సారైనా 'దిశా'నిర్దేశం చేస్తారా..?

- నాలుగేళ్ల తర్వాత నేడు దిశా సమావేశం
- పథకాలపై కొరవడిన పర్యవేక్షణ
- 28 శాఖలు.. 67 అంశాలపై చర్చ
- నిర్మాణాత్మక చర్చ తో అధికారులు భాగస్వామ్యం కావాలని కోరుతున్న ప్రజలు
- విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుపై జిల్లాలో పర్యవేక్షణ కొరవడుతోంది. ఏటా సాధించాల్సిన లక్ష్యాలు నీరుగారుతున్నాయి. ఈ పరిస్థితిని గాడిన పెట్టాల్సిన పాలనా యంత్రాంగం ఒక 'దిశ లేకుండా ముందుకు సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతీ 3 నెలలకు కోసారి సమావేశం కావాలి. గతంలో కమిటీ ఉన్న సమావేశం నిర్వహించలేదు. ప్రస్తుతం నూతన కమిటీ ఎన్నికై న నాటినుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. ఫలితంగా పథకాల ఫలాలు అర్హులకు చేరడంలో జాప్యమవుతోందనే విమర్శలు ఉన్నాయి. కాగా 4 సంవత్సరాల విరామం తర్వాత నేడు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో 'దిశ కమిటీ సమావేశమవుతోంది. కనీసం ఈసారైనా తీర్మానాంశాల అమలుపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన..**

2020 నవంబర్ 12 న అప్పటి నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది. జరిగిన సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్ లు, జిల్లా అధికారులు తదితరులు మొత్తం 81 మంది పాల్గొన్నారు. సంక్షేమం,



అభివృద్ధికి సంబంధించి 19 అంశాలపై తీర్మానం చేశారు. అయినా ఆయా లక్ష్యాల సాధనపై పెద్దగా దృష్టిసారించిన దాఖలాల్లేవు. అంతకుముందు తీర్మానాలకు సంబంధించి పలు సమస్యలను అధికారులు పరిష్కరించినట్లు అధికారులు శాఖల వారీగా లెక్కలు చెప్పిన.. క్షేత్రస్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి.

**పథకాలపై కొరవడిన పర్యవేక్షణ...**

జిల్లాలో విద్యారంగం గాడి తప్పింది. అక్రమ డిప్టేషన్ల తో విద్యాశాఖ అభాసు పాలు అవుతుంది. వైద్యారోగ్య శాఖలో అప్పటి నుంచి ఇప్పటివరకు మందుల కొరత వేధిస్తూనే ఉంది. పీహెచ్సీలో సిబ్బంది కొరత, డయాలసిస్ కేంద్రాలను పెంచాలన్న లక్ష్యంలో కొంత పురోగతి కనిపించినా.. రక్తశుద్ధి సేవలకు కిడ్నీ రోగులు నిరీక్షిస్తూనే ఉన్నారు. మరిన్ని యూనిట్లు పెంచితే తప్ప ఊరట కలిగేలా లేదు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల లో వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీపైనా గందరగోళ పరిస్థితి అర్హులకు న్యాయం జరగని పరిస్థితి నెలకొని వుంది. దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాల జారీ ఓ ప్రహసనంగా మారింది. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి పనులను సక్రమంగా గుర్తించకపోవడం, ఆడిట్ లలో అక్రమాలు వెలుగు చూడడం, మహిళా సంఘాల రుణాలు వీటికి సరైన పరిష్కారం చూపాల్సి ఉంది. పీఎం గ్రామీణ సడక్ యోజన, గిరివికాస్ పథకం, మారుమూల గ్రామాలకు త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం అంశాలపై మరింత దృష్టి సారించాలని డిమాండ్ ప్రస్తుతం కూడా వినిపిస్తుంది. అదేవిధంగాఎంపీ ల్యాండ్స్, కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం ఫసల్ బీమా యోజన, ముద్ర రుణలు, పీఎం ఆవాస్ యోజన్ తదితర పథకాల అమలుపై నిర్మాణాత్మక చర్చ జరిగతే ప్రయోజనకరంగా ఉంటుందని జిల్లావాసులు.. అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పథకాల ను మరింత పటిష్ట పరచాలని నల్లగొండ జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**28 శాఖలు.. 67 అంశాలు**

జిల్లా ప్రగతి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఇందులో కలెక్టరుతోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మున్సిపల్ చైర్పర్సన్ లు, నామినేటెడ్ సభ్యులు, కేంద్ర పథకాలు అమలు చేస్తున్న ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారు. కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటికి కేటాయించే నిధులతో కొనసాగుతున్న పనులపై దిశ' క్షుణ్నంగా సమీక్షించనుంది. కేంద్రప్రభుత్వం పరిధిలోని శాఖల పనితీరుపై చర్చించనున్నారు. ఇప్పటివరకు ఉన్న పురోగతి సమీక్షించి కొత్తగా చేపట్టాల్సిన పనులపై చర్చిస్తారు. కాగా ఈసారి 28 ప్రభుత్వ శాఖలుకు సంబంధించి 67 అంశాలపై చర్చ జరగనుంది.

**లోటుపాట్లు విజిలెన్సుకు...**

పథకాల్లో లోటుపాట్లను ఎత్తిచూపడంతోపాటు విజిలెన్స్ కు నివేదిక పంపించే అధికారం దిశకు ఉంటుంది. సమీక్ష లేక పథకాల అమలుపై పర్యవేక్షణ కొరవడింది.

**ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభం...**

జిల్లా దిశ కమిటీ సమావేశం జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానున్న ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు, సదుపాయాల కల్పన తీరుపై సమీక్షించనున్నారు. శాఖల వారీగా సమగ్ర సమాచారంతో అధికారులు హాజరుకానున్నారు. అయితే తూతూమంత్రంగా కాకుండా జిల్లా అభివృద్ధికి బాటలు వేసే నిర్మాణాత్మక చర్చలో అధికారులను భాగస్వాములు కావాలన్నది ప్రజలు, ప్రజాప్రతినిధుల ఆకాంక్ష. ఇటీవలే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీ కాలం పూర్తయినరున వారు సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు.

## అర్ధరాత్రి అకారణంగా రోడ్లు ఎక్కారో కేసులు తప్పవు

### డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు

### ఆపరేషన్ చెబుత్రాలో భాగంగా 26 బైక్ లు, 32 మంది అదుపులోకి

మిర్యాలగూడ,నవంబర్ 21,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో



బుధవారం అర్ధరాత్రి డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు ఆదేశాలతో ఆపరేషన్ చెబుత్రా కార్యక్రమం చేపట్టారు. పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అకారణంగా రోడ్డుపై తిరుగుతున్న 26 వాహనాలను, 32 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్



స్టేషన్ కు తరలించారు. వాహనాలకు సంబంధించిన సరైన డాక్యుమెంట్స్ లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కారణం లేకుండా అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి వాహనాలపై హల్ చల్ చేస్తే బైండోవర్లు చేస్తామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్,టూ టౌన్ సిఐలు కోట కరుణాకర్, పి. నాగార్జున, ఎస్సైలు బి. సుధీర్ కుమార్, బి. రాంబాబు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హలో మాదిగ చలో నల్లగొండ

### 23న నల్గొండలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయండి

### ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్టంలో తక్షణమే అమలు చేయాలి..

### ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడుతున్న వ్యతిరేక శక్తులకు ఈ సభతోనే మాదిగలు బుద్ధి చెప్పాలి.

మల్లేపల్లి, నవంబర్ 21, ( ప్రజాజ్యోతి):
ఈ నెల 23న నల్లగొండ జిల్లా కేంద్రంగా ఎన్.జి కాలేజీ మైదానంలో మాదిగ ప్రజా ప్రతినిధుల నాయకత్వంలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభను విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండలం పాలకేంద్రం గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పిఎస్ మండల సమావేశానికి మండల నాయకుడు అందుగుల తిరుపతి మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునిల్ మాదిగ ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగలు పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి వందలాది మంది మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయడానికి సిద్ధం కావాలి ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు వుంటుంది ఈ సభకు నల్లగొండ జిల్లాలో ఉన్న మాదిగ బిడ్డ వస్తున్నారు కాబట్టి మన మండలం నుంచి పెద్ద సంఖ్యలో నల్లగొండ సభకు తరలి రావాలని పిలుపునిస్తున్నాం.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి కురుమేటి వెంకట రమణ మాదిగ నాయకులు ఆదిరాల రమేష్,కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు అందుగుల తిరుపతయ్య.



వసు కుల విజయ్. లింగం. అందుగుల సైదులు. ముదిగొండ నరేందర్. క్రాంతి కుమారు. అందుగుల గుణ. ప్రసాదు. అందుగుల చంటి తదిపర్లు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

### -ప్రథమ స్థానం నాంపల్లి హైస్కూల్

### -ద్వితీయ స్థానం గాంధీజీ హైస్కూల్

నాంపల్లి, నవంబర్,21(ప్రజా జ్యోతి): చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పరీక్షలు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి యందు



నిర్వహించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి, పసునూర్, ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గాంధీజీ హైస్కూల్ నాంపల్లి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరుకు చెందిన విద్యార్థులు కె .మల్లికార్జున్, వి.సాయినేహా, రాపోతు శివ మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అదేవిధంగా గాంధీజీ పాఠశాల విద్యార్థులు పి వంశీ, కే రోహిత్ ,జే కావ్య జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. అదేవిధంగా నాంపల్లి పాఠశాల విద్యార్థులు తెలుగు మీడియం సంబంధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో విద్యార్థులు నవంబర్ 28న నల్లగొండ జిల్లా కేంద్రంలో పరీక్షలు రాయవలసిందిగా మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పరిశీలకులు జింకల సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, పల్లేటి వెంకటయ్య , గ్యార సంపత్ ,లక్ష్మణ్ , పసునూరు ఉపాధ్యాయులు వినోద్ కుమార్ గాంధీజీ స్కూల్ ఉపాధ్యాయులు గాదేపాక రవీందర్, కేశవులు మొదలగువారు పాల్గొన్నారు.

## కొర్ర చాంది పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన పిసిసి సభ్యులు పి ఏ సి యస్ చైర్మెన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి

మల్లేపల్లి,నవంబర్ 21, (ప్రజాజ్యోతి):
కొర్ర తండా (చింతకుంట్ల) గ్రామానికీ చెందిన యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజ్ గారి నానమ్మ కొర్ర చాంది శివైఖం



చెందారు. వారి స్వగ్రామంలో నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పిసిసి సభ్యులు పీఏసీఎస్ చైర్మెన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి గారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ కొర్ర రాము, కొర్ర నాను, కొర్ర తానీషా, కొర్ర కొమ్యు, కొర్ర శంకర్, యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొర్ర నాగరాజ్ నాయక్, కొర్ర యుగంధర్, సయ్యద్ మొయిన్ పాషా, కొర్ర లఖీరం కొర్ర కంద్య నాయక్ కొర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత పౌరుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దు

### బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి

నేరేడుచర్ల నవంబర్ 20 ( ప్రజా జ్యోతి)
భావి భారత పౌరుల భవిష్యత్తుతో పాలకులు చెలగాటం ఆడవద్దని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు నేరేడుచర్లలో సందర్శనకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లోనూ కలుషిత ఆహారాన్ని భుజించడం వల్ల వందల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వానికి ఎందుకు అంత అలసత్వమని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటిఎన్నో సంఘటనలు జరిగాయని, ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపుకుంటుందని అందువల్ల ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్నాయని దీనికి ఎక్కడో ఒక దగ్గర చెక్ పెట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని పిల్లలపై ఎంతో ఆశలు పెంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలల్లోనూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనూ చేర్పిస్తున్నారని, కాబట్టి తల్లిదండ్రులను నమ్మకం వమ్ము కాకుండా ఉండాలంటే ప్రభుత్వం అన్ని గురుకుల మరియు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ల కు ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే అందుకు సంబంధించిన ఉద్యోగులను బర్తరఫ్ చేయాలని ఆయన తన వినతి పత్రంలో డిమాండ్ చేశారు





## సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**రెంజల్ నవంబర్ 21(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని నీలా కునేపల్లి, కళ్యాపూర్, బోర్గం గ్రామాలలోని పలు కాలనిలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమారేటర్ల పని తిరును పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రెంజల్ మండలాంలోని పలు గ్రామాలను పర్యటిస్తూ సర్వే చేస్తున్న ఎన్యుమారేటర్లకు పలు అంశాలు సూచించడం జరిగిందన్నారు. అలాగే సర్వే పరంగా ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా లేదా ఏదైనా కొత్త అంశాలు గమనించారా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు, _ అంగన్వాడీ టీచర్, రాధికా,వీవోఏ లక్ష్మి సూపరవైజర్లు, పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | 8712686100 |
| సీసీ ఎస్పీ | 8712686099 |
| అడిషనల్ ఎస్పీ | 8712686101 |
| సిసి అడిషనల్ ఎస్పీ | 8712686098 |
| అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | 8712686102 |
| డీఎస్పీ కామారెడ్డి | 8712686103 |
| డీఎస్పీ ఎల్లారెడ్డి | 8712686104 |
| డి.ఎస్.పి బాన్సువాడ | 8712686105 |
| డి ఎస్పీ వర్టికల్ | 8712686106 |
| డిఎస్పి ఏఆర్ | 8712686107 |
| ఎస్ బి సి ఐ 1 | 8712686108 |
| ఎస్పి సీఐ 2 | 8712686109 |
| ఎస్పి ఎస్ఐ | 8712686110 |
| రిజర్వ్ ఇన్స్పెక్టర్ | 8712686111 |
| సిఐ సి సి ఎస్ | 8712686112 |
| ఎమ్‌టివో | 8712686115 |
| పోలీస్ కంట్రోల్ రూమ్ | 8712686133 |
| ఎస్పి కంట్రోల్ అండ్‌డిఎస్ ఆర్ | 8712686135 |
| సీఐ కామారెడ్డిటౌన్ | 8712686145 |
| కామారెడ్డి ఎస్సై వన్ | 8712686146 |
| కామారెడ్డి ఎస్ఐ 2 | 8712686147 |
| కామారెడ్డి రూరల్ సీఐ | 8712686148 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686149 |
| ఎస్హెచ్ఓ దేవన్ పల్లి | 8712686150 |
| ఎస్ హెచ్ ఓ మాచారెడ్డి | 8712686151 |
| ఎస్ హెచ్ఓ రామారెడ్డి | 8712686152 |
| బిక్నూర్ సర్కిల్ సిఐ | 8712686153 |
| ఎస్ హెచ్ ఓ బిక్కనూర్ | 8712686154 |
| ఎస్సై టూ బిక్కనూర్ | 8712686155 |
| ఎస్ హెచ్ ఓ దోమకొండ | 8712686156 |
| ఎస్ హెచ్ ఓ బిబిపేట | 8712686157 |
| ఎస్ హెచ్ ఓ రాజంపేట | 8712686158 |
| సీఐ ఎల్లారెడి | 8712686159 |
| ఎస్ హెచ్ ఓ ఎల్లారెడ్డి | 8712686160 |
| ఎస్ హెచ్ ఓ నాగిరెడ్డిపేట | 8712686161 |
| ఎస్ హెచ్ ఓ లింగంపేట | 8712686162 |
| సీఐ సదాశివనగర్ | 8712686163 |
| ఎస్ హెచ్ ఓ సదాశివనగర్ | 8712686164 |
| ఎస్ హెచ్ ఓ గాంధారి | 8712686165 |
| ఎస్ హెచ్ ఓ తాడువాయి | 8712686166 |
| సీఐ బాన్సువాడ టౌన్ | 8712686167 |
| ఎస్సై బాన్సువాడ వన్ | 8712686168 |
| ఎస్సైబాన్సువాడ టు | 8712686169 |
| సీఐ బాన్సువాడ రూరల్ | 8712686170 |
| ఎస్ హెచ్ ఓ పిట్లం | 8712686171 |
| ఎస్ హెచ్ ఓ నిజం సాగర్ | 8712686172 |
| ఎస్ హెచ్ ఓ బీర్ కూర్ | 8712686173 |
| ఎస్ హెచ్ ఓ నసురుల్లాబాద్ | 8712686174 |
| బిచ్కుంద సిఐ | 8712686175 |
| ఎస్ హెచ్ ఓ బిచ్కుంద | 8712686176 |
| ఏస్ ఎచ్ వో మద్నూర్ | 8712686177 |
| ఎస్ హెచ్ ఓ జుక్కల్ | 8712686178 |
| ఎస్ హెచ్ ఓ పెద్ద కొడప్ గల్ | 8712686179 |
| షీ టీం కామారెడ్డి | 8712686094 |

నూతనంగా ఏర్పడిన మరో మూడు మండలాలకు పాత మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మండలాలు ఉన్నాయి, పోలీస్ శాఖ మినహా, ఇతర శాఖలు నూతన మండలంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు ఉన్నారు.

# బీసీ కుల గణన జరిగితేనే మన హక్కులు మనకు చెందుతాయి

* బిసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్




ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: బీసీ కుల గణన జరిగితేనే మన హక్కులు మనకు చెందుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని ఆదర్శనగర్ లోని మేరు భవన్ లో జరిగిన బీసి కులగణన పై గురువారం జరిగిన బీసీ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత మన బీసీ కుల గణన జరుగుతుందని, మనమెంతో మనకంత రిజర్వేషన్లు రావాలంటే ఈ కులగణన జరగాల్సిందే అన్నారు. సోదరులకు బాబా సాహెబ్ అంబేద్కర్ పుణ్యాన వారెంతో వారికి అంత రిజర్వేషన్లు వచ్చాయి. కాని పట్టుమని 8 శాతం కూడా లేని అగ్రవర్ణాలు 10 ఈ డబ్ల్యూఎస్ పేరుతో రిజర్వేషన్లు సాధించారన్నారు. మనం ఎవరికి వ్యతిరేకం కాదు కానీ మన బీసీలకు రాజ్యాంగబద్ధ అధికారాలు లేవని, అదే విధంగా రాజకీయ అధికారాల అండదండలు లేవు కాబట్టే మనకు అన్యాయం జరుగుతుందన్నారు. ఎప్పుడో వంద ఏండ్ల కిందట 1931 లో బ్రిటీష్ పరిపాలనలో జరిపిన కులగణనలో మనం 54 శాతం ఉన్నామని తెలిసింది.అప్పుడు కేవలం 30,40 కులాలే మన బీసీ ల లిస్టులో ఉండే, ఇప్పుడు దాదాపు 130 కులాలు ఉన్నాయి ఇప్పుడు మనం దాదాపు 60 శాతం ఉంటాము అన్నారు. ప్రస్తుతం బిసీ ముద్దు బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ చోరవతొనే రాష్ట్రంలో కులగణన సాధ్యమైందని అన్నారు. మనమెంతో మనకు అంత వాటా దక్కాల్సిందేనని,ఈ బీసీ కులగణన జరిగితేనే మన రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్దత వస్తదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్,ఉద్యోగ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్,జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్,బుస్స ఆంజనేయులు,ఆకుల ప్రసాద్,కరిపే రవిందర్, ధర్మనం దేవేందర్,పోల్కం గంగాకిషన్,కొయ్యాడ శంకర్, శ్రీలత,నారాయణ రెడ్డి,సత్యప్రకాశ్,భూమన్న,పూల్గం హన్మాండ్లు, శ్రీనివాస్,లక్ష్మణా చారి,హనుమంత్ రావు,గంగాధర్, సాయిలు, భిక్షపతి, కోడూరి స్వామి, నగేష్, సుధర్శన్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం



*దివ్యాంగుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం క్రీడలు నిర్వహణ

* జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్

**ప్రజా జ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అంకిత్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శిశు దివ్యాంగ, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్లకు జిల్లా దివ్యాంగ వయోవృద్ధుల మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు కూడా చదువుతో పాటే అన్ని రంగాల్లో తోపాటు క్రీడల్లో కూడా చక్కని ప్రతిభను రాణిస్తారని అన్నారు. రవీంద్ర జైన్ అంధుడు అయినప్పటికి ఆయన స్వరకర్తగా గేయ రచయితగా గాయకుడు గా రామాయణ సీరియల్ కి పనిచేసారని మనం దరం చందు ఛాంపియన్ సినిమా చూడాలని అది ఒక దివ్యాంగుడి కి సంబందించిన సినిమా అని ఒక దివ్యాంగుడు పారా ఒలింపిక్ లో స్వర్ణ పథకం సాధించాడన్నారు. దివ్యాంగులు తాము దివ్యంగులమని ఆత్మన్యూనత భావానికి గురి కాకుండా మనోధైయిర్యముతో ముందుకు సాగాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2024 సంవత్సరంలో భాగంగా గురువారం విభిన్న ప్రతిభావంతుల క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ క్రీడల్లో దివ్యంగులకు వివిధ రకాల పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.అందులో క్యారం, రన్నింగ్,షాట్ పుట్,చెస్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ మూడో తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల, అంధుల పాఠశాలలకు చెందిన దివ్యంగులు,గ్రేసీ ఆర్గనైజేషన్,ఏపీ ఫోరానికి చెందిన పాఠశాల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు. సాధారణ వ్యక్తుల కంటే ఈ క్రీడల్లో మానసిక దివ్యంగా విద్యార్థులు ఎంతో అద్భుతంగా ఆటలు ఆడారన్నారు. కార్యక్రమంలోజిల్లా శిశు సంక్షేమ శాఖ సుపెరిండెంట్ ఇందిరా,స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఏపీఫోరం సెక్రెటరీ స్వరూప,గ్రేసీ డెప్ స్కూల్ నిర్వాహకురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మైలారం మత్స్యశాఖ సహకార సంఘంలో అక్రమాలు

* కష్టం మత్స్యకారులది, ఆదాయం అధ్యక్షుడికా...
* ఇదెక్కడి న్యాయం అంటున్న మత్స్యశాఖ సొసైటీ సంఘ సభ్యులు.



**బాన్సువాడ ప్రతినిధి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి ) కా**మారెడ్డి జిల్లా నసల్లాబాద్ మండల కేంద్రంలోని మైలారం గ్రామంలోని మత్స్యకార సొసైటీ లో 1991 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ నెంబర్ ఎల్286 ప్రకారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పేరుమీద ఏర్పాటు చేశారు. జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు కొనసాగుతూ మైలారం సొసైటీని కూడా తన గుప్పెట్లో పెట్టుకొని మచ్చాకారులకు తీవ్ర అన్యాయం చేశారని వారు వాపోయారు ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ జయశ్రీ ,మరియు మాజీ అధ్యక్షులు రాములు మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పల్లికొండ సాయిబాబా గత మూడు దఫాలుగా ఆయనే చైర్మన్గా కొనసాగుతూ మత్స్యకారులకు రావలసిన ఆదాయన్ని గండికొడుతూ మా వద్ద నుండి బైలా రిజిస్టర్, వాట రిజిస్టర్, మినిట్స్ బుక్కు, తీసుకొని దొంగ సంతకాలు ఫోర్జరీ చేసి, వాహనాలను మరియు కారు బొలెరో వాహనం, తీసుకున్నట్లు ఆలస్యంగా తెలుసుకున్నామన్నారు. మా పేద కుటుంబాలు కావడంతో మాకు రావాల్సిన ఆదాయన్ని గండికొడుతూ మా కుటుంబాన్ని రోడ్డుపై వేస్తున్న పల్లికొండ సాయిబాబా అనే వ్యక్తి,మరియు మత్స్యశాఖ డెవలప్మెంట్ అధికారి డోల్సింగ్ పైచర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మైలారం మత్స్యకారులు కోరుతున్నారు.

అధ్యక్ష పదవి అనేది సంఘ సభ్యుల సమక్షంలో తీర్మానం చేసి ప్రకటించాలి కానీ మత్స్యశాఖ అధికారులతో కుమ్మక్కై ఎలాంటి సంధకాలు తీర్మానం లేకుండా నేనే చైర్మన్ అని కొనసాగడం గమనార్హం, ఆయన అధ్యక్ష పదవి నుండి వెంటనే తొలగించాలని మా సొసైటీ మాకు ఇవ్వకపోతే ఎక్కడ దాకా అయినా వెళ్తామని మత్స్యశాఖ సహకార సంఘం సభ్యులు ముక్తకంఠంతో విలేకరుల సమావేశంలో తెలిపారు.

## బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉత్తర్వులు ఉపసవ్ హరించుకోవాలి



అసలు సిసలైన, కాంగ్రెస్ కార్యకర్తకు నియమించాలి

**బాన్సు వాడ ఆర్ సి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి )** బీర్కూరు , నసుర్లాబాద్ మండలాల, పరిధిలోని ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో బీర్కూర్ పట్టణానికి తరలివచ్చి ఉమ్మడి మండలాల అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని, టిఆర్ఎస్ పార్టీ నుండి ఇటీవలే వచ్చిన శ్యామలకి ఇవ్వడం సముచితం కాదని, గత చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి విశేష కృషి చేసిన తమను కాదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గెలవకుండా టిఆర్ఎస్ లో ఉండి ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పక్షంలో ఉన్నట్టు వంటి బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాకుండా అడ్డుకున్నారు, టిఆర్ఎస్ కొరకు పాటుపడిన వారిని ఈరోజు అత్యున్నత పదవులకు అర్హులు చేస్తూ నియమించడం బాధాకరమని తెలిపినారు. గత ప్రభుత్వంలో బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎన్నో క్రిమినల్ కేసులు పెట్టి అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన వారిని ఈరోజు పదవులు ఇవ్వడం సమంజసంకాదని ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలకు హై కమాండ్ కు తెలియజేయడానికి భారీ సంఖ్యలో వికాస్ అయినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సమావేశమై తమ నిరసనను తెలియపరచి ధర్నా నిర్వహించినారు. మున్ముందు కాంగ్రెస్ పార్టీ పెద్దలు మా మనోవేదనను గుర్తించకపోతే నియోజకవర్గ ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలివచ్చి గాంధీభవన్ వద్ద నిరాహార దీక్ష చేయడానికి పూనుకుంటామని తమ ఆవేదనను తెలియపరిచినారు. నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ను తొలగించి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, ప్రతి పాదించినటువంటి ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు AMC చైర్మన్ గా ఇవ్వాలని కోరారు.

ఇట్టి సమావేశంలో ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంబిలి బసవరాజ్ పటేల్ గారు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఏఐసీసీ మాజీ సభ్యు లు,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ సెక్రెటరీ అబ్దుల్ అహ్మద్ , బీర్కూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి పోగు నారాయణ,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి , మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎక్బల్, నసురుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు, భైరాపూర్ మాజీ సర్పంచ్ గుమ్మ లక్ష్మణ్, కిష్టాపూర్ మాజీ సర్పంచ్ పుల్లేని బాబురావు, మల్లపూర్ మాజీ సర్పంచ్ సాయిలు,సంబాపూర్ గ్రామస్తులు, దామరంచ మాజీ సర్పంచ్ తోట నారాయణ, బీర్కూర్ మండలం మాల మహానాడు అధ్యక్షులు మొగులయ్య, పోతుల వెంకటేశం, మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు,కుతాడి బ్రహ్మయ్య బీర్కూర్ మండలాల ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## పశు వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు



**రాజంపేట, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)** పశువులకు సోకే వ్యాధుల పట్ల పెంపకందారులు జాగ్రత్తగా ఉండాలని రాజంపేట పశువైద్యాధికారి అనిల్ రెడ్డి సూచించారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పలు పశువులకు కృత్రిమ గర్భాధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సరైన సమయంలో పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా పలు వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చు. పశువుల చనిపోయే ముప్పు తగ్గేందుకు సమయానుకూలంగా టీకాలు వేసుకోవడం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పశుసంవర్ధక రంగంలో అభివృద్ధి చెందాలంటే రైతులు అధిక అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు.



## జీజీ హెచ్‌ను సందర్శించిన డీజీ అనిల్ కుమార్

**ప్రజాజ్యోతి,నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్(డీజీ) అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్(ఎస్పీఎఫ్) సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ మాట్లాడుతూ ఆసుపత్రిలో సిబ్బంది పెంచాలని, ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేయాలని డీజీ ని కోరారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

* నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.



**బాన్సువాడ ఆర్ సి, నవంబర్ 21(ప్రజాజ్యోతి )** బాన్సువాడ పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను గురువారం సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం శుచి శుభ్రతతో వడ్డించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఎంఈఓ నాగేశ్వరరావుఉపాధ్యాయులు ఉన్నారు.

## రూ. లక్ష విలువ చేసే గేదె మృతి



**బాన్సువాడ ఆర్ సి, నవంబర్ 21(ప్రజాజ్యోతి )** వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్ల రూ. లక్ష విలువ చేసే పాడి గేద మృతి చెందిన సంఘటన వర్ని మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలో కుమ్మరి బాపురావుకు చెందిన పాడి గేదే గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో చికిత్స కోసం వైద్యాధికారులకు, గోపాల మిత్రలకు ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినా నిర్లక్ష్యంగా, వ్యవహరించడం వల్ల పాడి గేదె మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాడిగేదే గురువారం ఉదయం మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. వైద్యులు, గోపాల మిత్రలు వైద్యం అందించలేదని వారిపై జిల్లా వెటర్నరీ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

## సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా ఎంట్రీ చేయాలి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా ఎంట్రీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సదాశివనగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను సందర్శించారు. అక్కడ సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ తీరును పరిశీలించారు. ప్రతీ వ్యక్తి, ప్రతీ అంశం కు సంబంధించిన సేకరించిన వివరాలు పక్కాగా డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒకటికి, రెండు సార్లు పరిశీలించి నమోదు చేయాలని ఆపరేటర్లకు తెలిపారు. డాటా ఎంట్రీ లను సంబంధిత అధికారులు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి..

### వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్ నవంబర్ 21(ప్రజా జ్యోతి) రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు





సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం పూసాల పరిధిలో గల ఉన్న వసుంధర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రైస్ మిల్లు కు అలాట్ ధాన్యం కోనుగోలు కేంద్రాలు, ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది, వాటి వివరాలను , రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి రైస్ మిల్లుల వద్ద త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, రైస్ మిల్లులు వద్ద ఎక్కువ సమయం ధాన్యం వాహనాలు వెయిట్ చేయకుండా చూడాలని, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కోతుల సమస్యను పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

హుజురాబాద్, నవంబర్ 21, ప్రజా జ్యోతి :

హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య - నర్సింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య గారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టణంలో



కోతుల బెడద అధికంగా ఉందని, ప్రజలు బయటికి రావాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. ప్రతినిత్యం కోతులు ఎవరినో ఒకరిని గాయపరుస్తున్నాయని తెలిపారు. వందల సంఖ్యలో కోతులు రోడ్లపై, గోడలపై ఇళ్లపై యధేచ్ఛగా సంచారం చేస్తూ ఉండడంతో మహిళలు వృద్ధులు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులు, రెవెన్యూ, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ఇతర కార్యాలయాలకు వచ్చే సందర్శకులు, ఇందిరా మార్గంలోని వ్యాపారులు కోతుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుదీర్ఘకాలంగా ఈ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి కోతుల బెడదను నివారించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో 26 వ వార్డు యూత్ నాయకులు తిప్పబత్తిని విజయ్, పళ్ళ కిషోర్ తదితరులు ఉన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - డిఎంహెచ్ఓ వెంకటరమణ

హుజురాబాద్, నవంబర్ 21, ప్రజా జ్యోతి :

చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎం హెచ్ ఓ వెంకటరమణ ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని చిన్న పిల్లల పరిరక్షణ కేంద్రం, కార్మికుల గదిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... మోతాదుకు మించి ఆంటీబయాటిక్ వాడడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన



తెలిపారు. మితిమీరిన స్థాయిలో యాంటీబయాటిక్ ను వాడకూడదని ఆయన సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను చేయాలని తెలిపారు. అనంతరం డిఎంహెచ్ వో గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసిన వెంకటరమణ ఆసుపత్రి సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ వో చందు, ఆర్ఎంవో సుధాకర్ రావు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలతో ముందున్న వికాస తరంగిణి

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్

సుల్తానాబాద్ నవంబర్ 21(ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్: వికాస తరంగిణి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సామాజిక, ఆరోగ్య పరిరక్షణ సేవలు నిర్వహిస్తూ సమాజంలో కిలక పాత్ర పోషిస్తుందని సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్ అన్నారు.. .శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వర్యంలో స్వర్ణామృతప్రాసన ఔషధ గుళికల మందు పంపిణి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది .ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ ప్రతినెల పుష్యమీ నక్షత్రం ఉన్న రోజున స్వర్ణామృత ప్రాసన ఔషధ గుళికల మందు చిన్న పిల్లలకు పంపిణీ చేయడం గత కొన్ని నెలలుగా కొనసాగుతున్నదని, జీరో నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు ఇట్టి మందు వినియోగించుకున్న చో వారికి జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి,మేధాశక్తి పెంపొందించబడునన్నారు . మాటలు రాని పిల్లలకు మాటలు వచ్చుటకు తోడ్పడునని, రోగ నిరోధక శక్తి పెంపొందించడం వలన పిల్లలకు తరచుగా వచ్చే సీజనల్ వ్యాధులు కూడా రాకుండా ఉండే అవకాశం ఉందని, ఇట్టి ముందు హైదరాబాదు మచింతల్ లో ఉన్న జీయర్ ఆయుర్వేదిక్ యునివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేయబడినదని వివారించారు . తమ తమ పిల్లల కోసం వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ఇట్టి సదవకాశాన్ని వినియోగించు



కొనగలరనికోరారు.. సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ మాట్లాడుతూ స్వర్ణామృత ప్రాసన గుళికలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కోఆర్డినేటర్లు పొదిళ్ల రమేష్ గొట్టం రమేష్ గసిగంటి రవీందర్, ప్రసాద్ ,జూపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఒత్తిడితో ఎస్సీ వర్గీకరణను జాప్యంచేస్తున్న సీఎం

- ఎస్సీ వర్గీకరణ అమలుకోసం పోరాటమే మార్గం..
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ
- ఈనెల 30న ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మండల కమిటీ ఎన్నిక

జమ్మికుంట, నవంబర్ 21,ప్రజాజ్యోతి:

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. గురువారం జమ్మికుంట మండలం అనుబంధ సంఘాల సమీక్ష సమావేశాన్ని తునికి వసంత్ మాదిగ అధ్యక్షతన జమ్మికుంట లో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్బలం ఉందని అన్నారు.మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెనుకుంట్ల సాగర్ మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర ఆదిత్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాంపెల్లి శ్రీనివాస్ మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు దండు అంజయ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధికారప్రతినిది అంబాల రాజేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంబాల మధునయ్య మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గుండ్ల గణపతి మాదిగ, నాయకులు మోలుగురి అశోక్ మాదిగ, జిల్లా నాయకులు రాచపల్లి సదానందం,దొడ్డే అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా నిర్మాణాలు - కార్మికుల వెతలు

### - సింగరేణి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం
### - వృథాగా మారిన రూ.25 లక్షలతో నిర్మించిన మాంసం విక్రయా కేంద్రం
### - బీజేపీ మండలాధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్

రామగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) :

సింగరేణి అధికారుల నిర్లక్ష్య వైఖరితో కార్మికులకు వెతలు తప్పడం లేదని బీజేపీ మండలాధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రూ.25 లక్షలతో నిర్మించిన మాంసం విక్రయ కేంద్రం అధికారుల నిర్లక్ష్యానికి గురై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. సింగరేణి ప్రాంత నివాస సముదాయాల కాలనీలలోనీ కార్మికులకు నాణ్యమైన మాంసాన్ని అందించేందుకు, వర్తకులను ఒకే దగ్గర వ్యాపారం ఏర్పాటు చేసుకొనుటకు వీలు కల్పిస్తూ సింగరేణి స్థలంలో రూ.25 లక్షల వ్యయాన్ని ఖర్చు చేసి, నిర్మించి సంవత్సరాలు గడిచిన వినియోగంలోకి రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటోనానీ అనుమానం వ్యక్తం చేశారు., అధికారులు అలసత్వంతో మాంసం విక్రయశాల వృథాగా మారడంతో సింగరేణి కార్మికులకు వెతలు తప్పడం లేదన్నారు. ఏదో ఒక కార్యక్రమం పేరుతో కాలనీ పరిసరాలలో పర్యటిస్తున్న సింగరేణి అధికారులు, అసలు ఈ విక్రయశాల ఉందనే విషయాన్ని కూడా మర్చిపోయారని ఎద్దేవా చేశారు. కార్మికుల సౌలభ్యం కొరకు లక్షలు వెచ్చించి నిర్మించిన మాంసం విక్రయశాలపై ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర.సుధాకర్ రావు ఇప్పటికైనా దృష్టి సారించి అందుబాటులోకి తేవాలని డిమాండ్



చేశారు. ఆయన వెంట బీజేపీ సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, నాయకులు ఎండి.జానీ, సంతు, బాలయ్య, శంకర్, మెరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు సవరణలకు ప్రత్యేక క్యాంపు

### జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు

జమ్మికుంట, నవంబర్21,ప్రజాజ్యోతి :

జమ్మికుంట మండలంలోని 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్ గా నమోదు చేసుకొనుటకు, ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులు తొలగింపులు సవరణకై భారత ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం ప్రత్యేక క్యాంపును రెండు రోజులు ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు



తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1జనవరి2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు క్రొత్త ఓటర్లుగా నమోదు చేయుటకు,ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలకై ఎన్నికల సంఘం వారి ఫారం 6, 7, 8, క్లెయిమ్ లు దరఖాస్తు చేయుటకు 23,24నవంబర్2024 రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నామని తెలిపారు.. సంబంధిత బి ఎల్ ఓ పోలింగ్ కేంద్రాలలో ఉదయం10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## చొప్పదండి లో ఘనంగా మత్స్యకార, మహాసభ దినోత్సవం

చొప్పదండి ,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు చొప్పదండిలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాలు ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు చీకట్ల లచ్చయ్య, అధ్యక్షుడు కుందేళ్ళ బాలకిషన్, ఉపాధ్యక్షులు పిడుగు తిరుపతి, చిల్ల ఐలయ్య, మంద నరసయ్య, యామ రమేష్, ఈర్ల స్వామి, మల్లేశం, గిడుగు రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన సైనిక్ విద్యార్థులు

చొప్పదండి, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు ఈనెల 28న జరిగే జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కెసి రావు



తెలిపారు. రిశ్వంత్ (10వ తరగతి), హర్షిత్ (9వ తరగతి), తేజేశ్వర్ (8వ తరగతి) కరీంనగర్లో జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 టాలెంట్ టెస్టులో విజయం సాధించి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ కాళహస్తి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లైబ్రేరియన్ సుధాకర్ రెడ్డి తదితరులు అభినందించారు.

## భర్త ,పిల్లలను వదిలి ప్రియుడితో..

చొప్పదండి ,నవంబర్ 21 ( ప్రజా జ్యోతి):

భర్త, పిల్లలను వదిలి ప్రియునితో పారిపోయి 20 రోజుల తర్వాత ఇల్లు చేరుకున్న ఒక మహిళ ఉదంతం చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం గుమ్లాపూర్



గ్రామానికి చెందిన వివాహిత మహిళ దేశాయిపేటకు చెందిన ఒక యువకుడితో ఇల్లు వదిలి వెళ్ళిపోయింది. ఇద్దరు పిల్లలు ఉన్న సదరు మహిళ ఇంట్లో ఉన్న రెండు లక్షల నగదు, బంగారు ఆభరణాలతో వెళ్లిపోయిందని భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా ప్రస్తుతం భర్త తనతో కాపురానికి నిరాకరిస్తున్నాడని, తనను పెళ్లి చేసుకోమంటే ప్రియుడు కూడా ఒప్పుకోవటం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. వివాహిత మహిళ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారైందని, ప్రియుని మోజులో పడి పచ్చని సంసారాన్ని నాశనం చేసుకుందని పలువురు వ్యాఖ్యానించారు. అక్రమ సంబంధాల మోజులో పడి అబం, శుభం ఎరుగని పిల్లల భవిష్యత్తు నాశనం చేయవద్దని పలువురు ఈ సంఘటనపై మాట్లాడుతూ అన్నారు.

### నేడు నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటన

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లాలలో పర్యటించనున్నారు. నల్లగొండ జిల్లాలో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే దిశా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు యాదగిరిగుట్టలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేస్తారు.సాయంత్రం నల్గొండలో ప్రజా విజయోత్సవాల్లో పాల్గొంటారు. రాత్రి 11 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

## మతోన్మాద శక్తుల నుంచి తెలంగాణ ను రక్షించుకోవాలి

### శ్రామికుల ఐక్యతను బలోపేతం చేయాలి.. మత సామరస్యాన్ని కాపాడాలి

### వామపక్ష పార్టీల నాయకులు

గోదావరిఖని , నవంబర్ 21(ప్రజాజ్యోతి):

మతోన్మాద శక్తుల నుంచి తెలంగాణను రక్షించుకోవాలని పలువురు వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు .గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో మతోన్మాద వ్యతిరేక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం,సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య,సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నంది రామయ్య,సీపీఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే రాజన్న, సిపిఐ (ఎం ఎల్) రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని ఆరోపించారు.రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ,ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతుందని మండిపడ్డారు.కులం,మతం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు.కులం,మతం,ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని వాపోయార.మహిళలు,దళితులు,ఆదివాసీల పై దాడులు,దౌర్జన్యాలు,అత్యాచారాల పట్ల ఎలాంటి పట్టింపు లేదన్నారు.బిజెపి ప్రభుత్వ విధానాల పై ప్రజలను చైతన్య పరచడానికి మతసామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ప్రజా సమస్యలు,పౌర హక్కులు,లౌకిక ప్రజాస్వామ్యం,సామరస్యం,రాజ్యాంగ విలువల పరిరక్షణం,నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం,కులో న్మాదం,రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదని చాటి చెప్పాలన్నారు.ఆర్ఎస్ఎస్,బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి పిలుపునిచ్చారు.ఈ సదస్స లో జిల్లా వామ పక్ష పార్టీల నాయకులు కే.కనకరాజు,ఎం మహేశ్వరి, జూపాక శ్రీనివాస్,ఈ.నరేష్,ఈ రామకృష్ణ,గౌతమ్ గోవర్ధన్,వేల్పుల కుమారస్వామి,ఐ.కృష్ణ,రమేష్,గుండేటి మల్లేశం,మోహన్, బి.అశోక్,ఉపేందర్, చంద్రశేఖర్, మేరుగు చంద్రయ్య, గుమ్మడి వెంకన్న పాల్గొన్నారు.



## లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మహా పడిపూజ

మధిర ఆర్సి ప్రజా జ్యోతి:
మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా కార్యక్రమంలో మొదటి బుధవారం లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో వలిశెట్టి శ్రీనివాసరావు స్వామి 18 వ పడి సందర్భాన్ని పురస్కరించుకొని మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చెరుపల్లి శ్రీధర్ గురుస్వామి, బత్తుల శ్రీనివాసరావు గురుస్వామి, లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించినటువంటి కార్యక్రమానికి ఊటుకూరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భజన బృందం ఆధ్వర్యంలో కొనసాగిన భజన కార్యక్రమంలో మాలాధారులు, భక్తులు అయ్యప్ప స్వామి నామ స్మరణతో భక్తిపారవశ్యం పొందారు. తదనంతరం మాలాధారులకు మరియు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

## అక్టోబర్ 28 న ఆర్టీసీ కార్గోలో పాత పార్సిల్ వేలం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
ఖమ్మం డిపో పరిధిలోని ఖమ్మం బస్టాండ్ యందు కార్గో అండ్ పార్సెల్ సర్వీస్ విభాగానికి సంబంధించి వినియోగదారులు తీసుకెళ్ళనీ పాత పార్సిల్లను అక్టోబర్ 28వ తేదీ గురువారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం కొత్త బస్టాండ్ ఆవరణంలో వేలం వేయునట్లు ఎటిఎం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.
ఆసక్తి గలవారు గురువారం. రోజున జరిగే వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. లాజిస్టిక్ ఆఫీస్ పరిధిలోని పెండింగ్ పార్సల్స్ క్లియరెన్స్ కోసం వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## 24న ఓహెూ మేఘమాల కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:



ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వర సుధా మేఘమాల యూనిట్ ఆధ్వర్యంలో ఓహెూ మేఘమాల కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మధురమైన ఘంటసాల పాటలతో పాటుగా మనసుని ఉల్లాసపరిచే చక్కని డాన్సులతో ప్రదర్శించబడతాయి. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులై విజయవంతం చేయగలరని స్వర సుధా మ్యూజికల్ డైరెక్టర్ కే మాధవరావు అన్నారు.

## మండలంలో పూర్తి కావస్తున్న కుటుంబ సర్వే

ఎంపిఓ రవీంద్ర ప్రసాద్

కారేపల్లి, నవంబర్ 21, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తికావస్తుందని ఎంపీఓ, ఎం. రవీంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియజే



శారు. మండలంలో కుటుంబ సర్వే తొంబై శాతం పూర్తయింది. ఈనెల 9వ తేదీ నుండి మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో సర్వే ప్రారంభమైంది. మండలంలో గుర్తించిన కుటుంబాలలో ఇప్పటివరకు 90 శాతం కుటుంబాల సర్వే పూర్తి చేశారు. 157 మంది ఎన్ని మరేటర్లు 12 మంది సూపర్వైజర్ల పర్యవేక్షణలో గ్రామాల్లో ముమ్మరంగా సర్వే కొనసాగుతుంది. సర్వే చేస్తున్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్న క్రమంలో గతంలో గుర్తించిన కుటుంబాల కంటే కొన్ని కుటుంబాలు అదనంగా రావడంతో మండలంలో దాదాపు సర్వే నేడు శుక్రవారంతో పూర్తవుతుందన్నారు.

## ఎమ్మెల్యే సోదరుడి మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

కారేపల్లి,నవంబర్ 21,ప్రజా జ్యోతి:



వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సోదరుడు మాలోత్ మాల్యా నాయక్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నసింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మాల్యా నాయక్ స్వగ్రామమైన కొత్తగూడెం హేమచంద్రపురంలో ఆయన భౌతిక కాయానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తోకలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తలారి చంద్రప్రకాష్,ఇమ్మడి తిరుపతిరావు, పెద్దబోయిన ఉమా శంకర్,మెదర టోని, మల్లెల నాగేశ్వరరావు,కడియాల సుధాకర్,గుగులోత్ నాగవేణి,గుగులోత్ భీముడు,ఎండి హనీఫ్, ఎండి యాకుబ్ అలీ,మేదరి రాజా,షఫీ, తొగర శ్రీను, తదితరులు ఉన్నారు.

## వైన్ షాపులపై ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేసిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్

పాలేరు నవంబర్21 ప్రజా జ్యోతి
పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు లో గల రెండు వైన్ షాపులతో ప్రజలు పడుతున్న ఇక్కట్లపై పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఎక్సైజ్ సూపర్డెంట్ కు



గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం-సూర్యాపేట రాష్ట్రీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా రెండు వైన్ షాపులు నిర్వహిస్తూ అనధికారికంగా సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫుల్లుగా మద్యం సేవించిన మందుబాబులు రాత్రిపూట మహిళలు ఆటో దిగి ఇంటికి వెళుతుండగా అల్లరి పెడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఉదయం బడికి ,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఇటువంటి అనుభవాలే ఎదురైతున్నాయి అన్నారు. రహదారి పక్కనే వైన్ షాపులు ఉండటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. ప్రధానంగా మందుబాబులు వాహనాలు రోడ్డు సగభాగంలో పెడుతుండడంతో సమస్య మరింత తీవ్రతరంగా ఉందన్నారు. ఈ పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొక్కు.రాజు,శేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బి ఫార్మసీ ద్వారా 100% ఉద్యోగాలు: డాక్టర్ కృష్ణమోహన్

సాయిస్ఫూర్తిలో ఓరియంటేషన్ ప్రోగ్రాం.

సత్తుపల్లి నవంబర్21 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని సాయిస్ఫూర్తి కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సర విద్యార్థులకు, నూతన తరగతులు ప్రారంభోత్సవ సందర్భంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి. కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఫార్మసీ విద్యకు ఎంతో విలువ ఉన్నదని,100% ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, బీఫార్మసీ చేసినవాళ్లు దేశ విదేశాల్లో, ఎందరో తమ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు. అలాంటి విద్య మీకు అందుబాటులోకి రావడం మీరు చేసుకున్న అదృష్టమని, విద్యార్థులు బుద్ధిగా చదువుకొని మంచి మెరిట్ తోటి,ఈ 4 సంవత్సరాలు పూర్తి చేస్తే కొలువు మీ చేతిలోనే ఉంటుందన్నారు. సాయిస్ఫూర్తి కళాశాల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్, కళాశాల చైర్మన్,రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండిపార్థ సారథి రెడ్డి , విప్పాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత బండి అన్విధ,నూతన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ కళాశాలకు చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని, నిర్మాణం శరవేగంగా సాగుతుందని విద్యార్థులు మంచిగా చదువుకొని లక్ష్యంతో ఉండాలని కచ్చితంగా అభివృద్ధి చెందే విధంగా ఉండాలని,మీకు సపోర్టుగా కళాశాల అండదండలు ఉ




ంటాయని, విద్యార్థులకు కావలసిన ల్యాబ్ లు, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు కళాశాలకు వచ్చి మంచిగా నేర్చుకొని, మంచి పొజిషన్లో వుండి, తల్లిదండ్రులకు సమాజానికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొండా రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వ్యాధులపై రివ్యూ సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమణ వ్యాధులపై రివ్యూ సమావేశం




జరిగింది. అర్బన్ లో స్క్రీనింగ్, ఫాలో అప్,అభా జెనరేషన్ లు తక్కువగా నమోదు అవుతున్నాయని, వాటిని పురోగతి సాదించాలి అలాగే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి చెప్పారు.అలాగే మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంలో కోల్డ్ చైన్, మెయింటైన్, ఎం సి పి కార్డ్స్ నింపటం, చేసిన సేవలు అప్డేషన్ లాంటివి సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని చెప్పారు.లక్ష్యాలు సాదించాలని ముఖ్యంగా అభా జనరేషన్ జరుగటల్లేదని దాని పై వైద్యులు దృష్టి పెట్టాలని డబల్ యు హెచ్ ఓ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాధ్ తెలిపారు. అనంతరం మంచుకొండ పీ హెచ్ సి వైద్యులు సిబ్బంది కి జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్ రివ్యూ తీసుకొని మాట్లాడుతూ(సెషన్ జరిగే కార్యక్రమంలో )వ్యాధి నిరోధక టీకాలు వేసేటప్పుడు వాక్సిన్ ఎక్సపైరీ తేదీ, కోల్డ్ చైన్, తగిన సూదులు, మరియు రిజిస్టర్లు కలిగి వాటిని సరైన పద్దతిలో వాడుతున్నారో లేదో వైద్యులు, సూపర్వేజర్లు మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు యూ విన్ యాప్ నందు అప్ డేట్ చేయించాలని అన్నారు. సూపరవైజర్లకు సబసెంటర్ లను విభజించి వాటి లో జరిగే అన్ని కార్యక్రమాల అమలు భాద్యతలు అప్పగించారు. అలాగే జిల్లా లో మంచుకొండ పీ హెచ్ సి ఆదర్శంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ (%చీజణ%)డాక్టర్ రామారావు, డెమో సాంబశివరెడ్డి, హెచ్ ఈ ఓ సత్యనారాయణ, హెచ్ ఈ మురళి, సిబ్బంది పాల్గొన్నారు

## అడ్వీ టెక్నాలజీ కు ఎంపికైన 8మంది యస్ బిఐటి విద్యార్థులు

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అడ్వీ టెక్నాలజీ కు తమ కళాశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల






చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్కు ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని టెక్నాలజీలపై అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లెస్ వెహికిల్స్ మరియు రోబోటిక్స్ కూడా ఇలా ఆవిర్భవించినవే అని వారు గుర్తు చేసారు. మేక్ ఇన్ ఇండియా వారి సౌజన్యంతో నిర్వహించే ప్రాజెక్టుకు క్లైయింట్ అయిన అడ్వీ టెక్నాలజీ తమ కళాశాలను సందర్శించటం, తమ విద్యార్థులను ఎంపిక చేయటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ కు జరిగిన ఎంపికలో ప్రతిభ చూపించిన 8 మంది విద్యార్థులకు వార్షిక వేతనంగా 7 నుంచి 8 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు. విద్యార్థులు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. వైద్య, రోబోటిక్స్, టెలీకమ్యూనికేషన్ రంగాలలో రానున్న రోజులలో విపరీతమైన టెక్నాలజీ కొరత ఏర్పడుతుందని, ఆయా రంగాలలో విద్యార్థులు నైపుణ్యత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి.ఈ.ఓ. డా మనుసూధన్ బి.యస్., చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ లలిత. యస్., కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా॥ఎ జె. రవీంద్రబాబు, డా యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్, నర్సులు ,ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేయాలి

భద్రాచలం టౌన్, నవంబర్ 21(ప్రజాజ్యోతి )
భద్రాచలం పట్టణంలో గురువారం పిఓడబ్ల్యూ పి వై ఎల్




సంఘాల వాల్పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు మునిగేలా మహేశ్వరి మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆస్పత్రిలో పనిచేసే ఆయాలకు కాంట్రాక్ట్ వర్కర్లకు సకాలంలో జీతాలు అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సరిగా లేకపోవడం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పేదవారు ప్రభుత్వ ఆసుపత్రి పై ఆధారపడి ఉంటారని వీరికి వైద్యం సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ మరియు మందులు సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ హాస్పటల్ని ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీ తో వైద్య సేవలు అందించాలని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ లకు,నర్సులకి రక్షణ కల్పించి. ప్రభుత్వ వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయాలని వారు అన్నారు.
ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఏజెన్సీ లో ఉన్న ప్రజల్ని ఆర్థిక ఇబ్బందులు పెడుతున్న ప్రైవేట్ హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ ఆస్పత్రులకు కొమ్ము కాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలోకి రిఫర్ చేస్తూ ఆర్థిక సంబంధాలు పెట్టుకొని ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్న వైద్యుల్ని గుర్తించి వారి మీద చర్యలు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ప్రవేట్ ఆసుపత్రులకు ప్రజలు వెళ్లినప్పుడు టెస్టులు మందుల పేర్లతో ఇస్తారాజ్యంగా వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని. టెస్టులు ధరల చూచి ని బోర్డ్లపై ప్రకటించాలని వారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రిని బలోపేతం చేయాలని ప్రవేట్ మెడికల్ మాఫీ అని అరికట్టాలని వారి అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో. దాసరి సాయన్న, కుమారి, ఎస్.కె మైమదా, కృష్ణవేణి, షకీరా ,శాంత తదితరులు పాల్గొన్నారు

## రోడ్లను మరమ్మతులు చేయండి

### ప్రజల ప్రాణాలను కాపాడండి మాలమహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్

భద్రాచలం టౌన్,నవంబర్ 21 ( ప్రజా జ్యోతి )
భద్రాచల పట్టణం లోరోడ్లపై గుంతలు ఏర్పడి ప్రజల ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్నందున రోడ్లను మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ సంబంధిత అధికారులను జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ వేడుకున్నారు .గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణా అయోధ్య గా పేరుగాంచిన భద్రాచల పట్టణంలో రోడ్లన్నీ గుంతల మయంగా ఏర్పడి భద్రాచలంకు వచ్చే లక్షలాది మంది యాత్రికులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని దేవుడు దర్శనానికి వచ్చే పరిస్థితి ఏర్పడిందని ,అదేవిధంగా స్థానిక ప్రజలు కూడా అనే ఇబ్బందులకు గురవుతున్నారు కావున సంబంధించిన అధికారులు సత్వరమే స్పందించి రోడ్లను మరమ్మతులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడండి అంటూ అధికారులను వేడుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సినిగిరి చిట్టిబాబు ,సిద్ది దేవయ్య ,సెనగ అర్జున్ ,అశోక్ ,రమణయ్య తదితరులు పాల్గొన్నారు



## 26న వాహనల లక్కీడ్రా..

ఇల్లందు, నవంబర్ 21, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె ఓసి, ఏరియా హాస్పిటల్ లో అద్దె వాహనల కోసం అక్టోబర్ నెలలో దరఖాస్తు



చేసుకున్న భునిర్వాసితులకు ఈ నెల 26న లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో జియం మాట్లాడుతూ వాహనాల కోసం ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలోనే టెండర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జియం కార్యాలయంలో లక్కీ డ్రా నిర్వహించి టెండర్ దారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. టెండర్లు వేసిన వారందరు సకాలంలో లక్కీ డ్రా నిర్వహణకు హాజరు కావాలని కోరారు.

## బోడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పీ

టేకులపల్లి, నవంబర్ 21,ప్రజాజ్యోతి :
బోడు పోలీస్ స్టేషన్ ను గురువారం ఇల్లందు డీఎస్పీ ఎన్.చంద్రభాను ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.వర్టికల్స్ వారీగా ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిత్యం పెట్రోలింగ్ సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా




కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసులో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు .అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.మావోయిస్టు కధలికల పైనా నిఘా పెట్టాలని ఎప్పటికపుడు మావోయిస్టు సమాచారం సేకరిచాలని సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్,ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ

టేకులపల్లి, నవంబర్ 21, ప్రజాజ్యోతి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ( బాల శాస్త్రవేత్తలు) అన్నపురెడ్డిపల్లి లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో జిల్లాలోనే గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థి బి. ధోని 7 వతరగతి- 3ర్డ్ ప్రైజ్ ను ఎన్నిక కాబడ్డారు. సైన్స్ ఫెయిర్ కు విద్యార్థులను తయారు చేసినటువంటి ఉపాధ్యాయులు డి. రమాదేవి , డి.తరాబాయి ,ఏ. సైదులు, లక్ష్మీనారాయణ , వారినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బి.అమర సింగ్ , పాఠశాల సిబ్బంది అభినందించారు.అన్ని విభాగాలలో ప్రతిభను చాటుతున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కోయగూడెం విద్యార్థులు ఇటీవల జరిగిన గిరిజన రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఉట్నూర్ లో పాఠశాల నుండి టెనికాయిట్ - సీనియర్ విభాగం నుండి ఇర్పా సాయికిరణ్ 9 వ తరగతి అతడు సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. టెన్నికాయిట్ జూనియర్ విభాగం నుండి వజ్జ గౌతమ్ 7 వ తరగతి విద్యార్థి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. రాష్ట్రస్థాయి క్రికెట్ స్టేట్ మీట్ పోటీలలో అండర్ 14 లో జరుపులా నిహాల్ నాయక్ 8 వ తరగతి రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడల్లో ఆడి ప్రతిభ కనబరిచారు .వారి ప్రతిభను గుర్తించి వివిధ విభాగాల్లో ముందుకు తీసుకెళ్లే పీడీ బి .మోతీలాల్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రాజు, నాగేశ్వర రావు, రమాదేవి, బాలరాజు, హాము, సైదులు, మోతీలాల్ ,రాంబాబు, వెంకటేశ్వర్లు , రవి కుమార్, జానకి, మంగమ్మ, లక్ష్మీనారాయణ , భద్రు, బాల, కిషోర్ సింగ్, సామ్యా తదితరులు పాల్గొన్నారు.

